


# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 67 | శనివారం 07 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## సివిల్స్‌లో కొర్లాం యువకుడి సత్తా



# యుద్ధ భయాలతో మార్కెట్లు విలవిల...

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధ ప్రభావంతో స్టాక్ మార్కెట్ల భారీ పతనం

ఒక్కరోజే 1097 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

బహ్రెయిన్ ఆయిల్ రిఫైనరీపై ఇరాన్ దాడితో పెరిగిన చమురు ధరలు

భారీగా పడిపోయిన బ్యాంకింగ్, రియల్టీ రంగ షేర్లు

డాలర్‌తో పోలిస్తే 91.84 స్థాయికి పడిపోయిన రూపాయి విలువ



అంతర్జాతీయ ఉద్రిక్తతలు దేశీయ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. అమెరికా-ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఏడో రోజుకు చేరుకోవడంతో శుక్రవారం దలాల్ స్ట్రీట్ విలవిల్లాడింది. ఆయిల్ ధరలు భగ్గుమనడం, యుద్ధ భయాలతో ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు దిగడంతో సూచీలు కుప్పకూలాయి. మార్కెట్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1,097 పాయింట్లు కోల్పోయి 78,918 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 315 పాయింట్లు నష్టపోయి 24,450 వద్ద ముగిసింది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. నిఫ్టీ బ్యాంక్ సూచీ 2.15 శాతం పతనమై 57,783 వద్దకు చేరింది. నిఫ్టీ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా నష్టాలను చవిచూశాయి.


## అయోధ్యలో అమితాబ్ భూమి కొనుగోలు



### రూ.35 కోట్లతో 2.67 ఎకరాల భూమి సేకరణ

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక నగరం అయోధ్యలో బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ భారీ పెట్టుబడి పెట్టారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హౌస్ ఆఫ్ అభినందన్ లోధా నుంచి రూ.35 కోట్లతో 2.67 ఎకరాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని కొనుగోలు చేశారు.

## రాజ్యసభకు తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవం!



## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు

అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం

3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం

స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్

లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా

అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సీఎం బాబు

## బొత్సకు మళ్లీ అస్వస్థత...

శాసనమండలిలో ప్రసంగిస్తుండగా బొత్సకు అస్వస్థత

విషయం గమనించి విశ్రాంతి తీసుకోవాలన్న మంత్రి పయ్యావుల

వెంటనే మండలికి చేరుకుని పరీక్షలు చేసిన వైద్యులు





# యుద్ధం కొనసాగితే ఇబ్బందే!

నిత్యావసరాల ధరలు పెరిగే అవకాశం

పెట్రోల్, వంట నూనెలపై కూడా ప్రభావం

ఎరువుల ధరలు సైతం..

అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం జిల్లాపై ప్రభావం చూపే పరిస్థితులు కనిపిస్తున్నాయి. యుద్ధం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో నిత్యావసరాల ధరల పెరుగుదల ఖాయమని వ్యాపారులు అంటున్నారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్, బిస్కెట్లు, వంట నూనె, సబ్బులు, షాంపులు, టూత్ పేస్టులు, ఎరువుల వంటి ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

### రైసినా డైలాగ్-2026' సదస్సుకు హాజరు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. దేశ రాజధానిలో జరిగే ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్-2026' సదస్సుకు హాజరుకానున్నారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి టూర్ షెడ్యూల్ ఖరారైంది. శనివారం ఉదయం 10:50గంటలకు చంద్రబాబు నాయుడు ఢిల్లీ బయలుదేరుతారు.

## లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

### నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

ఏపీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో పలువురి నిందితుల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు సంబంధించిన రూ.441 కోట్ల ఆస్తులను శుక్రవారం అటాచ్



# మళ్లీ గూడుపుఠాణి!

కూటమి ప్రభుత్వం వచ్చిన కొన్నాళ్లకే ఒక రిటైర్డ్ ఐఏఎస్ హైదరాబాద్‌లోని తన నివాసానికి కొందరు ఏపీ ఐఏఎస్‌లను పిలిపించుకొని జగన్‌కు ఎలా సహకరించాలో గీతోపదేశం చేశారు. ఈ వ్యవహారాన్ని అప్పట్లో 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతో కంగుతిని మీటింగ్‌లు ఆపారు. ఇప్పుడు మళ్లీ గూడుపుఠాణీ భేటీలు మొదలుపెట్టారు. ఈసారి మరో అధికారి ఆ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ సర్వీసులో సుదీర్ఘకాలం పనిచేసి, అత్యున్నత పదవుల్లో ఉండి పదవీ విరమణ చేసిన ఆ ఐఏఎస్ అధికారి జగన్ 'దూత'గా రంగప్రవేశం చేశారు. ఐఏఎస్‌లలో తనకున్న పరిచయాలు ప్రయోగించారు. తమతో కలిసివచ్చే, ఏకీభవించే టీమ్‌ను నిర్మించుకునే ప్రయత్నాలు గట్టిగా ప్రారంభించారు. శుక్రవారం ఆయన విజయవాడకు వచ్చారు. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయం సమీపంలో ఉండే ఒక అపార్ట్‌మెంట్ వద్దకు నలుగురైదుగురు ఐఏఎస్‌లను పిలిపించుకున్నారు. 'మార్నింగ్ వాక్' చర్చలు నడిపిద్దామని ప్లాన్‌చేశారు. అయితే, అక్కడ సురక్షితం కాదన్న ఉద్దేశంతో మకాం మార్చారు. కృష్ణా నదికి ఆవల విజయవాడ క్లబ్ రోడ్‌లో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌ను వేదికగా చేసుకున్నారు. దాని యజమాని ఈ రిటైర్డ్ పెద్దాయనకు జిగిరీ దోస్తు. అప్పుడు, ఇప్పుడూ ఈ రిటైర్డ్ అధికారి వ్యవహారాలన్నీ ఆయనే చూస్తుంటారు.

జగన్ దూతగా రిటైర్డ్ ఉన్నతాధికారి..

పలువురు ఐఏఎస్‌లతో రహస్య భేటీ

కూటమి సర్కారులో ఏం జరుగుతోంది?..

ప్రభుత్వంపై బురదజల్లడం ఎలా?

కీలక సమాచారం అందించండి..

మరికొందరినీ మనవైపు తిప్పండి

ఆ రిటైర్డ్ అధికారి 'కర్తవ్య బోధ'.. రెండు గంటలు సాగిన మాటామంతీ

ఆ ఐఏఎస్‌లలో అంతా కార్యదర్శి స్థాయివారే!

వారంతా ఐఏఎస్‌లు, మరికొందరు ఉన్నతాధికారులు!

ప్రభుత్వ విధానాల రూపకల్పనలో, వాటి అమలులో కీలక పాత్ర పోషించాల్సిన వారు!

జగన్ హయాంలో అడ్డగోలు పనులకు సహకరించి వివాదాస్పదులయ్యారు!

## కేతిరెడ్డికి వంతపాడారు!

ఆయన భూఆక్రమణలపై తప్పుడు నివేదికలు

అప్పటి తహసీల్దార్లు ఇద్దరికి షోకాజ్ నోటీసులు

పది రోజుల్లో వివరణ ఇవ్వాలని సీఎస్ ఉత్తర్వులు



# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బ్జడెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నీస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. యోగా, నేచురోపతి లాంటి అంశాలను మేళవించి ప్రజారోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజారోగ్యాన్ని సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వైట్ కాలర్ క్రైమ్స్, డిజిటల్ క్రైమ్స్, సైకోలు సోషల్ మీడియాలో అరాచకం చేస్తున్నారని.. మహిళలపై నేరాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. మావోయిస్టులను కట్టడి చేశామని.. ఫ్యాక్షనిజాన్ని రూపుమాపామని తద్వారా ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు కొత్తగా రప్పా రప్పా రాజకీయం వచ్చిందని.. 'పెళ్లికి వెళ్తే కూడా రప్పా రప్పా అంటూ దాడులు చేయాలా? భద్రతకు వెళ్లిన ఎస్ఐ గాయపడేలా పర్యటనలు ఉంటాయా? గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్‌లను పక్కన పెట్టుకునే నాయకుడు ఎక్కడైనా ఉంటారా? కటౌట్లకు పొట్టేళ్లతో రక్తాభిషేకం చేయటం ఏమిటి? ఇంత నేరుగా హింసను ప్రోత్సహిస్తారా?' అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోస్టు మార్టానికి కారకులైన వారు పోస్టు మార్టానికే వెళ్తారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు.

దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు.

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.

## నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

ఢిల్లీకి చేరుకున్న అనంతరం మధ్యాహ్నం 2గంటలకు ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో రైసినా డైలాగ్-2026 సదస్సులో పాల్గొంటారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైసినా డైలాగ్ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ఫిన్లాండ్ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ సహా 110 దేశాలకు చెందిన 2,700మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. 'జియో పాలిటిక్స్- జియో ఎకనామిక్స్' అంశం ఆధారంగా చర్చలు సాగనున్నాయి. సదస్సులో 'సాంకేతికత- సుపరిపాలన- భవిష్యత్' అనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఉపన్యాసం చేయనున్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత విధాన నిర్ణయాలు, డిజిటల్ పౌర సేవలు వంటి అంశాలను వివరించనున్నారు. అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు అనుసరిస్తున్న నిర్ణయాలను వారికి తెలపనున్నారు సీఎం చంద్రబాబు.

## లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

చేసింది ఈడీ. ఈ మొత్తంలో స్థిర, చరాస్తులు ఉన్నాయి. షెల్ కంపెనీల ద్వారా రూ.104 కోట్లు వీరు కొల్లగొట్టారంటూ ఈడీ వివరించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. అటాచ్ చేసిన జాబితాలో బ్యాంక్ బ్యాలెన్స్‌లు, ఫిక్స్ డ్ డిపాజిట్లు, భూములు ఉన్నాయి. ఇక కసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. బూనేటి చాణక్యకి సంబంధించిన సంస్థల ఆస్తులను అటాచ్ చేసింది. దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థల ఆస్తులను అటాచ్ చేశారు. అలాగే మనీ లాండరింగ్ కేసులో భాగంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. తాత్కాలికంగా ఈ ఆస్తులను అటాచ్ చేసింది. హైదరాబాద్ ఈడీ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ చర్యలు తీసుకుంది.

## కేతిరెడ్డికి వంతపాడారు!

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూ ఆక్రమణలకు సహకరించిన తహసీల్దార్లు చిక్కుల్లో పడ్డారు. వైసీపీ హయాంలో ధర్మవరం తహసీల్దార్లుగా పనిచేసిన యుగేశ్వరి దేవి, నీలకంఠారెడ్డికి ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి వైసీపీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి అనుకూలంగా వారిద్దరూ వ్యవహరించారు. భూ ఆక్రమణలకు, ధర్మవరం చెరువు ఆక్రమణలకు సహకరించారు. దీనిపై తుంపర్తి గ్రామానికి చెందిన పరమేశ్ బలిగొల్ల అనే వ్యక్తి చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు 904, 904-బి, 904-సి, 905-2, 908-1, 909-1, 909-2లోని కొండప్రాంతం, సర్వే నం.661లోని ధర్మవరం చెరువులో 20 ఎకరాలను వెంకటరామిరెడ్డి ఆక్రమించారని ఆరోపించారు. ఆ భూముల్లో ఫాంహౌస్, గుర్రపుశాలలు, బోటింగ్, రేస్ కోర్సులు తదితరాలను నిర్మించారని తెలిపారు. విచారణలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు అప్పటి ధర్మవరం ఇన్‌చార్జి తహసీల్దారు యుగేశ్వరి దేవి తప్పుడు నివేదిక ఇచ్చారు. కేతిరెడ్డి నిర్మించిన ఫాంహౌస్ సర్వే నం.904లో ఉందని, అది ధర్మవరం చెరువులో లేదని నివేదిక ఇచ్చారు. ధర్మవరం చెరువు సర్వే నం. 661-1తో ఉందని, యర్రగుడ్డం కొండకు సమీపంలోని ధర్మవరం చెరువులో 20 ఎకరాల భూమి ఆక్రమణకు గురికాలేదని నివేదిక సమర్పించారు. ఆ తరువాత ధర్మవరం ఆర్డీఓ నిర్వహించిన విచారణలో సర్వే నం. 904, పాత సర్వే నం. 661-1 నుంచి బ్లాక్‌గా విభజించినట్లు గుర్తించారు. దీంతో కేతిరెడ్డి నిర్మించిన ఫాంహౌస్ ధర్మవరం చెరువులోనే ఉందని తేలింది. సర్వే నం.904 అసైన్‌మెంట్‌కు సంబంధించి రికార్డులు అందుబాటులో లేవని వెల్లడైంది. దీంతో యుగేశ్వరి దేవి విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని గుర్తించిన ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

**మ్యుటేషన్‌లో అక్రమాలు** ధర్మవరంలో తహసీల్దారుగా పనిచేసిన నీలకంఠారెడ్డి వెబ్‌ల్యాండ్ రికార్డులతో కార్యాలయ రికార్డులను సరిచూడకుండానే మ్యుటేషన్లు/ఎంట్రీలు చేశారు. సర్వే నం. 905-2లోని 2.42 ఎకరాల అసైన్డ్ భూమిని గాలి వసుమతి (కేతిరెడ్డి తమ్ముడి భార్య) పేరిట నిబంధనలకు విరుద్ధంగా నమోదు చేశారు.

**యువగళం పాదయాత్రలో వెలుగులోకి** అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ధర్మవరంలోని చిక్కవడియార్ చెరువు పక్కన గుట్టపై ఫాంహౌస్ నిర్మించారు. అప్పటిదాకా యర్రగుడ్డం కొండగా పిలిచే ఆ ప్రాంతం, గుర్రాల కోటగా మారిపోయింది. ఈ అక్రమాలన్నీ లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో వెలుగులోకి వచ్చాయి. చెరువు కబ్జా గురించి లోకేశ్ అప్పట్లో బహిరంగ ఆరోపణలు చేశారు.

## తిరువూరులో ఉద్రిక్తత

ఎన్టీఆర్ జిల్లాతిరువూరు నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరువూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై టీడీపీ, విపక్ష వైసీపీ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇరు వర్గాల కీలక నేతలు 'బోసు బొమ్మ' సెంటర్‌లో చర్చకు వెళు
_న్న విషయం తెలుసుకొని పోలీసులు రంగ ప్రవేశం చేశారు.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ

ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి జస్టిస్ లీసా గిల్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టులో తొలుత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ హైకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రికార్డు సృష్టించనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

వనపర్తి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏదుల మండల కేంద్రం సమీపంలో ఓ ఆటో ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారిని వెంకటయ్య (50), సుమిత్ర (42)గా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వనపర్తి జిల్లా పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానిక ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

## బెంచీలు కొన్నారు.. పిల్లలు నేలపైనే కూర్చున్నారు!

'ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చేశాం.. అద్భుతంగా రంగులేసి అదరగొట్టాం..' అని ప్రచారం చేసుకున్న జగన్ పాలనలో నాడు-నేడు పథకం అమలు తీరును కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) తీవ్రంగా దుయ్యబట్టింది. పథకం అమలులో అనేక లోపాలను గుర్తించింది. బెంచీలు కొనుగోలు చేసినా పిల్లలు నేలపైనే కూర్చున్నారని, ఎక్కువ ప్రమాణాలు చూపించి తక్కువ ప్రమాణాల ఫ్యాన్లు బిగించారని స్పష్టం చేసింది. అవసరానికి మించి ఇండెంట్ పెట్టిన అధికారులను బాధ్యులను చేయాలని సిఫారసు చేసింది. వైసీపీ హయాంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను కాగ్ విడుదల చేసింది. దీనిలో గుర్తించిన లోపాలు, ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పులపై కాగ్ కీలక విషయాలు వెల్లడించింది. నాడు-నేడు పథకం కింద రిపేర్లు, రంగులు వేయడం, బల్లలు, ఫ్యాన్లు, ఇంటరాక్టివ్ ప్యానెళు ,, స్మార్ట్ టీవీలను కొనుగోలు చేశారు. వీటిని రెవెన్యూ వ్యయానికి బదులుగా, మూలధన వ్యయం కింద చూపించారు. స్కూల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టమ్(ఎస్‌టీఎంఎస్) టెక్నాలజీ అమలుకు సంబంధించిన ఏజెన్సీ ఎంపికను నామినేషన్ ప్రాతిపదికన చేశారు. వాస్తవానికి టెండర్ల ద్వారా చేయాలి. నామినేషన్ విధానంలో కాకుండా పోటీతత్వ, పారదర్శక ప్రక్రియను అనుసరించాలి. కానీ, అలా చేయలేదు. నాణ్యతా ప్రమాణాల నిర్ధారణకు 157 ఫ్యాన్లను పరిశీలించగా, వాటిలో 71 ఫ్యాన్లు(45.22శాతం) నిర్దేశిత ప్రామాణికం కంటే 210 తక్కువ సీఎంఎం(ప్రతి నిమిషానికి ఘనపు మీటర్లు) కలిగి ఉన్నాయి. మరో 220 ఫ్యాన్లను పరిశీలిం చగా 67 ఫ్యాన్లలో 380 కంటే తక్కువ ఆర్‌పీఎం కలిగి ఉన్నాయి. మౌలిక సదుపాయాలపై 108పాఠశాలలను పరి శీలించగా 33(31శాతం) గ్రీన్‌చాక్ బోర్డులు నిరు పయోగంగా కనిపించాయి.రూ.76.8లక్షలతో ఏర్పా టుచేసిన తాగునీటివ్యవస్థ పనిచేయడం లేదు. డ్యూయెల్ డెస్క్‌ల కోసం రూ.383.51 కోట్లు ఖర్చు చేశారు. 108 పాఠశాలలను పరిశీలిస్తే 32 పాఠశాలల్లో 1,973 మంది విద్యార్థులు నేలపైనే కూర్చున్నారు. వస్తువుల కొనుగోలుకు ఇండెంట్ పెట్టే ముందు పాఠశాలల్లో వాస్తవ అవసరాన్ని నిర్ధారించే వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలి. అవసరాలకు మించి ఇండెంట్ పెట్టిన అధికారులను ప్రభుత్వం బాధ్యులను చేయాలి. **విద్యుత్తు రంగం అస్తవ్యస్తం** రాష్ట్ర విద్యుత్తు రంగాన్ని వైసీపీ హయాంలో అస్తవ్యస్తం చేశారని కాగ్ అక్షింతలు వేసింది. నిర్వహణ లోపాలతో విద్యుత్తు సంస్థలను నష్టాలపాలు చేశారని పేర్కొంది. 2022-23లో ఐదు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు కలిపి మొత్తం రూ.1,251.63 కోట్ల నష్టాన్ని చవిచూడగా, ఇందులో రూ.1,227.55 కోట్లు (98.07) నష్టం కేవలం ఏపీ విద్యుత్తు అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ ద్వారానే వచ్చిందని కాగ్ నివేదిక పేర్కొంది. మూడు విద్యుత్తు పంపిణీ సంస్థలు రూ.29,544.74 కోట్లు, విద్యుత్తు అభివృద్ధి కంపెనీ రూ.3,863.65 కోట్లు నష్టాలు నమోదు చేశాయని వివరించింది.

## అయోధ్యలో అమితాబ్ భూమి కొనుగోలు

సంబంధిత లావాదేవీని శుక్రవారం పూర్తి చేసినట్లు లోధా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. అయోధ్యలో అమితాబ్ ఇప్పటికే పలు పెట్టుబడులు పెట్టారు. ఒక్క లోధా ప్రాజెక్ట్‌ల్లో మూడు చోట్ల, మొత్తంగా అయోధ్యలో నాలుగు చోట్ల పెట్టుబడులు పెట్టారు. అయోధ్య రామ మందిరానికి దగ్గర్లో లోధా సంస్థ అభివృద్ధి చేసిన సరయు ప్రాజెక్ట్‌లో 2024 జనవరిలో అమితాబ్ తొలుత స్థలం కొనుగోలు చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు దగ్గర్లోనే తాజాగా మరో స్థలాన్ని అమితాబ్ తాజాగా కొన్నారు. ఇది కాకుండా 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక ప్లాట్‌ను లోధా నుంచి గతంలో కొనుగోలు చేశారు. అమితాబ్ బచ్చన్ పెట్టుబడుల వెనుక దీర్ఘకాలిక వ్యూహం, అయోధ్యపై ఉన్న ఆయకున్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయని లోధా గ్రూప్ ఛైర్మన్ అభినందన్ లోధా పేర్కొంది. దేశంలో అతిపెద్ద ల్యాండ్ డెవలపర్‌గా ఉన్న హౌస్ ఆఫ్ లోధా.. ఇప్పటికే పలు నగరాల్లో సేవలందిస్తోంది. దేశవ్యాప్తంగా 48 నగరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## యుద్ధ భయాలతో మార్కెట్లు విలవిల...

సెక్టార్ల వారీగా పరిశీలిస్తే.. ప్రైవేట్ బ్యాంక్, పిఎస్‌యు బ్యాంక్, రియల్టీ రంగాలు టాప్ లూజర్స్ గా నిలిచాయి. అయితే ఎఫ్‌ఎంసీజీ, ఐటీ రంగాలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. మరోవైపు యుద్ధ వాతావరణం కారణంగా డిఫెన్స్ షేర్లలో మాత్రం జోరు కనిపించింది. ఎన్‌ఎస్‌ఈలో పలు డిఫెన్స్ కంపెనీల షేర్లు, ప్రభుత్వ రంగ సంస్థల షేర్లు 9 శాతం వరకు లాభపడటం గమనార్హం. ఇరాన్ క్షిపణి దాడులతో బహ్రెయిన్‌లోని ఆయిల్ రిఫైనరీ దెబ్బతినడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 86 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతుండగా, అమెరికన్ క్రూడ్ 81 డాలర్లు దాటింది. దీంతో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.09 శాతం తగ్గి 91.84 వద్ద ముగిసింది. మార్కెట్లో అనిశ్చితి పెరగడంతో ఇండియా విక్స్ (వీఐఎక్స్) సూచీ 11 శాతం పెరిగింది. ప్రస్తుతం నిఫ్టీకి 24,500 పాయింట్లు కీలక మద్దతుగా నిలుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## యుద్ధం కొనసాగితేఇబ్బందే!

**పెట్రోల్, డీజిల్..** జిల్లాలో 117 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రస్తుతం లీటరు పెట్రోల్ ధర రూ.109.37, డీజిల్ రూ.97.49గా ఉంది. రోజుకు సగటున లక్ష లీటర్ల పెట్రోల్, అదే స్థాయిలో డీజిల్ వినియోగం ఉంటుందని ప్రాథమిక అంచనా. పెరిగిన వాహన వినియోగంతో వీటి వాడకం భారీగా పెరిగింది. ఇరాన్ సమీపంలోని హర్మూజ్ జలసంధి మీదుగానే చమురు నిల్వలు మన దేశంలోకి రావాలి. ప్రస్తుతం హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. మరోవారం రోజులు ఇదే పరిస్థితి ఉంటే చమురు దిగుమతులు నిలిచిపోనున్నాయి. దీనివల్ల ఇక్కడ పెట్రోల్, డీజిల్‌కు కొరత ఏర్పడనుంది. దీన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు డీజిల్, పెట్రోల్‌ను అధిక ధరకు విక్రయించే అవకాశం ఉంది.

**వంట నూనెలు..** జిల్లాలో ప్రజలు ఎక్కువగా సన్‌ఫ్లవర్, పామాయిల్, రైస్‌బ్రాన్, వేరుశెనగ నూనెను ఎక్కువగా వినియోగిస్తుంటారు. అన్నిరకాల వంట నూనెలు కలిపి 1,700 టన్నులను వ్యాపారులు విక్రయిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ప్రతినెల రూ.15 కోట్ల వ్యాపారం జరుగుతోంది. ఇందులో సన్‌ఫ్లవర్ నూనె రష్యా, ఉక్రెయిన్, అర్జెంటీనా నుంచి ఎర్ర సముద్రం మీదుగా నౌకల్లో దేశానికి దిగుమతి అవుతోంది. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంతో దిగుమతులు ఆగితే వంట నూనెల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం లీటరు సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.150 వరకూ ఉంది.

**ఎరువులు, నిత్యావసరాలు..** జిల్లాలో ఏటా 50 వేల టన్నుల వరకూ ఎరువులు వినియోగిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. డీఏపీ, ఎస్ఎస్‌పీ ఎరువుల తయారీ కోసం సంబంధిత కంపెనీలు సల్ఫర్, సల్ఫ్యూరిక్ యాసిడ్‌ను వినియోగిస్తుంటాయి. ఈ ముడిసరుకు 80 శాతం వరకు ఖతార్, యూఏఈ, ఒమన్ నుంచి మన దేశానికి వస్తుంటుంది. యుద్ధం ఇలాగే కొనసాగితే వీటి దిగుమతి ఆగిపోయి ఆ ప్రభావం ఎరువుల ధరపై పడే అవకాశం ఉంది. గత ఏడాది డీఏపీతో పాటు ఇతర ఎరువులు అందక రైతులు ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా చాలా నిత్యావసరాల వస్తువులు యూఏఈ, సౌదీ అరేబియా, ఇరాక్, కువైట్, ఒమన్, ఖతర్, యెమన్, బెహ్రయిన్, జోర్డాన్, ఈజిప్ట్, సుడాన్ తదితర దేశాల నుంచి మన దేశానికి దిగుమతి అవుతుంటాయి. వీటిలో బిస్కెట్లు, తలనూనె, సబ్బులు, షాంపులు, టూత్‌పేస్టులు, కంది పప్పు, పెసర పప్పు తదితర వస్తువులు ఉన్నాయి. అయితే యుద్ధ ప్రభావంతో వీటి దిగుమతులు తగ్గుతాయి. రవాణా చార్జీలు కూడా రెట్టింపు అవుతాయి. ఈ ప్రభావం వాటి ధరలపై పడే అవకాశం ఉంది.

**ధరలు పెరిగే అవకాశం ఉంది..** ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగితే రానున్న రోజుల్లో నిత్యావసరాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్, కొన్ని నిత్యావసరాల వస్తువులను ఇతర దేశాల నుంచి మనం దిగుమతి చేసుకుంటున్నాం. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి విలువ కూడా తగ్గుతోంది. ద్రవోల్బణం పెరగడానికి అవకాశం ఉంటుంది. యుద్ధం నాలుగైదు వారాలు జరిగితే మాత్రం ధరలు కొద్దిగా పెరిగే అవకాశం ఉంది.

## బొత్సకు మళ్లీ అస్వస్థత..

వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు లోనయ్యారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో బొత్స తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే స్పందించారు. బొత్స ఇబ్బందిని గుర్తించిన మంత్రి పయ్యావుల.. ప్రసంగాన్ని కాసేపు నిలిపివేసి, కూర్చుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికారులు వెంటనే వైద్యులను మండలికి పిలిపించారు. అక్కడికి చేరుకున్న వైద్య బృందం అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో బొత్సకు పలు రకాల పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు (బీపీ)లో హెచ్చుతగ్గుల కారణంగానే బొత్స అస్వస్థతకు గురయ్యారని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. అస్వస్థత నేపథ్యంలో అసెంబ్లీ వైద్యులు.. బొత్సకు రెగ్యులర్ గా చికిత్స అందించే స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ మాట్లాడారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్య చికిత్స కోసం బొత్సను హైదరాబాద్ కు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే బొత్స అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## మళ్లీ గూడుపుఠాణి!

ఆయన ఫ్లాటులో కూర్చుంటే ఎవరికంటా పడే అవకాశం ఉండదని భావించారు. కానీ... మ్యాటర్ లీకై పోయింది. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో ఈ మాటామంతీ మొదలైంది. పదిగంటల దాకా కొనసాగింది. ఆరేడుగురు ఐఏఎస్‌లతోపాటు మరికొందరు ఉన్నతాధికారులు... మొత్తంగా డజను మంది ఈ భేటీలో పాల్గొన్నారు. ఆ ఐఏఎస్‌లలో అందరూ కార్యదర్శి స్థాయి అధికారులే కావడం గమనార్హం. అందులో కొందరు జగన్ ప్రభుత్వంలో వెలుగు వెలిగిన వారే ఉన్నారు. ప్రస్తుతం కీలక శాఖల్లో పనిచేస్తున్న వారున్నారు. ప్రభుత్వ పెద్దల అతిముఖ్యమైన శాఖలు చూసేవారు కూడా ఉన్నారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఏం జరుగుతోంది? ఎవరెవరితో సంప్రదింపులు జరుగుతున్నాయి? మీ కొలీగ్స్ నుంచి తాజా సమాచారం రాబట్టండి. కాంట్రాక్టర్లు, ఇతర ప్రముఖులను ప్రభుత్వ పెద్దలు కలుస్తున్నారా? ఎవరెవరితో ఏ సందర్భాల్లో సమావేశాలు జరిగాయి? వాళ్లు ప్రభుత్వంలో చేస్తోన్న పనులు ఏమిటి? ఏయే శాఖల్లో ఏమేం నడుస్తున్నాయి? ప్రభుత్వంపై బురదజల్లేందుకు అవసరమైన సమాచారం మాకు ఇవ్వండి. మీకు ఏం కావాలోం మేం చేసుకుంటాం"... ఇదీ జగన్ దూతగా వచ్చిన ఆ రిటైర్డ్ ఐఏఎస్ ఇచ్చిన సందేశం, ఆదేశం, భరోసా! చంద్రబాబు ప్రభుత్వం అధికారులపై కఠినంగా వ్యవరించే అవకాశమే లేదని... ధైర్యంగా ఉంటూ చాపకింద నీరులా జగన్‌కు సహకరించాలని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. పట్టువదలకుండా... : 'జగన్ దూత' ఏడాదికిందటే రహస్య భేటీలకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కానీ, ఆయనను కలవడానికి సర్వీసులో ఉన్న అధికారులు వెనుకంజ వేశారు. అయినా... ఆయన తన ప్రయత్నాలు ఆపలేదు. పదేపదే సంకేతాలు పంపిస్తూనే ఉన్నారు. దీంతో... 'ఒకసారి వెళ్లి కలుద్దాం. ఇంకా భవిష్యత్తు చాలా ఉంది. తర్వాత మంచి అవకాశాలు వస్తాయి. ఈలోపు నజరానాలూ రావొచ్చు' అనే ఆలోచనతో కొందరు ఈ మంతనాల మీటింగ్‌కు వెళ్లినట్లు తెలిసింది. ఈ భేటీకి ఒక మహిళా అధికారి కూడా వెళ్లారు. ఇంకా ఈ సమావేశానికి వెళ్లిన వారిలో... జగన్ ప్రభుత్వంలో హల్‌చల్‌చేసిన వారు, ఆయన ద్వారా ప్రత్యక్ష, పరోక్ష లబ్ధి పొందిన వారు, అడ్డగోలు తప్పులు చేసినా భద్రంగా బయటపడిన వారూ ఉన్నారు.

# నంద్యాలలో ఘనంగా టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు వేడుకలు





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 6 ( నంది పత్రిక )**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ద్వితీయ కుమారుడు, టీడీపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానుల కోలాహలం మధ్య ఫయాజ్ గారు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మా నాన్నగారు, గౌరవ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి అడుగుజాడల్లో నడుస్తూ, నంద్యాల ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు . ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల ప్రేమే నాకు శ్రీరామరక్ష అని తెలిపారు ". ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, యువతను భాగస్వాములను చేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఫయాజ్ తెలిపారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి, అలాగే పేద ప్రజల సంక్షేమానికి తమ కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ పుట్టినరోజు తనకు మరింత బాధ్యతను గుర్తు చేసిందన్నారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ నాయకత్వంలో ఫయాజ్ గారు పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు మరియు ఫరూక్ గారి అభిమానులు పాల్గొని ఫయాజ్ గారికి ఘనంగా సన్మానం చేశారు.సీనియర్ పాత్రికేయులు విజయ్ ఆనంద్,కంభం సతీష్ కుమార్ లు శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్సై చేతుల మీదుగా పరీక్షా ప్యాడ్లు పంపిణీ.

**దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ.**



**శిరివెళ్ల(నంది పత్రిక) :** సిరివెళ్ల మండల కేంద్రంలోని కస్తూరి భా బాలికల విద్యా వసతి గృహంలో ఎస్సై మధుసూదన చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థినిలకు పరీక్ష ప్యాడులను లను పంపిణీ చేశారు.దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తరపున కస్తూరిబా గాంధీ పాఠశాలలోని 50మంది విద్యార్థులతోపాటు ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నటువంటి వందలాదిమంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రశాంతమైన వాతావరణంలో కృషి పట్టుదలతో ఇష్టపడి చదువుతూ ఉత్తమ మార్కులు సాధించాలని ఎస్సై మధుసూదన పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇది ఒక ప్రోత్సాహకర బహుమతిగా భావించి పోటీపడి చదివి అధిక మార్కులు సాధించి తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్సై మధుసూదన సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరూ మంచిగా చదివి పరీక్ష కార్డుల కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అనే ఉద్దేశంతో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు ఈటుకూరు వెంకట్ ఈ ప్యాడ్లు దాతల సహాయ సహకారాలతో అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగమల్లే శ్వర రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విశ్వనగర్ సమస్యలను పరిష్కరించకుంటే పోరు తప్పదు!





## నంద్యాలలో మూడవ రోజూ ఆగని ప్రజా నిధి సేకరణ.. వర్తక, వ్యాపారుల అపూర్వ స్పందన

**నంద్యాల ప్రతినిధి. మార్చి 06 . (నంది పత్రిక**

):నంద్యాల పట్టణంలోని విశ్వనగర్‌లో స్థానిక సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి లాగే ఉన్నాయని, పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులకు లేదని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు పట్టణంలోని విశ్వనగర్ ప్రాంతంలో నిధుల సేకరణ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్, పట్టణ సహాయ కార్యదర్శి జి. లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇంటి పన్నులు, చెత్త పన్నుల వసూళ్లలో చూపే అత్యుత్సాహం స్థానిక సమస్యల పరిష్కారంలో ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. విశ్వనగర్ ప్రజలతో కలిసి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై పెను పోరాటానికి సీపీఐ పట్టణ సమితి సన్నద్ధమవుతోందని వారు హెచ్చరించారు. ప్రజా గొంతుకను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో సాగుతున్న ఈ నిధుల సేకరణలో సీపీఐ శ్రేణులు పట్టణ వీధుల్లో ప్రభంజనంలా సాగారు. నాయకులు బృందాలుగా విడిపోయి ఇంటింటికీ, అంగడంగడీకీ వెళ్లి పార్టీ నిధిని సేకరించారు. పాలకులు సాగిస్తున్న అణచివేతపై, నింగినంటుతున్న ధరలపై రాజీలేని పోరాటం సాగించే ఏకైక శక్తి ఎర్రజెండానే అని నాయకులు ఈ సందర్భంగా చాటిచెప్పారు. ప్రజా సమస్యలే అజెండాగా సాగుతున్న ఈ కార్యక్రమానికి స్థానికులు, వ్యాపారులు నీరాజనాలు పలికారు. సామాన్యులు సైతం తమ వంతు సహకారాన్ని ఉత్సాహంగా అందజేయడం విశేషం. పాలకుల గుండెల్లో నిదురపోయేలా రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ చైతన్యవంతమైన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, పట్టణ కార్యదర్శి పద్మావతి తదితరులు పాల్గొని నిధుల సేకరణను విజయవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక.



**సిరివెళ్ల (నంది పత్రిక)** చాగలమర్రి మండలంలోని కేజియన్ ఫంక్షన్ హాల్ లో చిందలూరు రమణయ్య రమణమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాసులు గారి వివాహం కేజియన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వధూవరులను రాష్ట్ర అఖిల భారత రజక సంఘం ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక మరియు గోస్పాడు మండల ఉపాధ్యక్షులు మదిలేటి రజక తదితరులు పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారిని పెళ్లి నిర్వాహకులు బ్యాండ్ వాయిద్యాలతో టపాసులు పేలుస్తూ పూలు చల్లుతూ బ్యాండ్ వాయిద్యాలతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు వేద మంత్రాల మధ్య జరిగిన వివాహ వేడుకలకు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పలు రకాలైన వంటకాలతో తయారు చేసిన స్వీట్లతో పాటు ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో ఆదర్శ దంపతుగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నా ఆశీర్వదించారు.

# అధికారులకు పారిశుద్ధ్యపు సెగలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 6:** ఇంటి పన్నులు, కుళాయి పన్నులు వెంటనే చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కోరుతూ ప్రజలకు అధికారులు చేస్తున్న విజ్ఞప్తులను గురించి ప్రజలు పట్టించుకోవడం లేదు. గ్రామాలలో సమస్యలను తీర్చకుండా ఉంటే పనులు ఎలా చెల్లించాలి అంటూ అధికారులను ప్రజలు నిలదీసే పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయి. బండి ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రి శుక్రవారం ఈర్నపాడు గ్రామాన్ని సందర్శించిన నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులే ఎదుర్కోవాల్సి వచ్చింది. గ్రామంలో ఇంటి పన్ను త్వరగా చెల్లించాలని ఎంపీడీవో గాయత్రి మహిళలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో చేసిన విజ్ఞప్తి పట్ల అక్కడ మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను గురించి ఎవరు పట్టించుకోవడంలేదని ఐదు రోజులు పైబడి నుండి కాలువలలోని కూడికను తొలగించడం లేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు తీర్చకుంటే పనులు ఎందుకు కట్టాలంటూ మహిళలు ఎంపీడీవో ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో పారిశుధ్య పనులను చేయించడం జరుగుతుందని ఎంపీడీవో చెప్పినప్పటికీ అక్కడ మహిళలు వినకపోవడంతో ఎంపీడీవో అక్కడి నుండి వెనుతిరగాల్సి వచ్చింది. తర్వాత ఎంపీడీవో కడమల కాలువ గ్రామాన్ని సందర్శించి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రామంలో కూడా పారిశుద్ధ్య పనులను చేపట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం బండి ఆత్మకూరులో పన్ను వసూళ్లకు వెళ్లిన అధికారులకు ఇలాంటి అనుభవమే ఎదుర య్యింది. పుల్లమ్మ అనే మహిళ ఇంటి పన్ను చెల్లించాలని సచివాలయ సిబ్బంది ఆమె ఇంటికి వెళితే తేల్చి చెప్పింది. తమ ప్రాంతంలో సంవత్సరం నుండి డ్రైనేజీ కాలువను గూర్చి వేయడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, సమస్యను పరిష్కరించనప్పుడు మీకు ఎందుకు పన్ను కట్టాలి అంటూ ఆ మహిళ నిలదీయడంతో అధికారులు వెను తిరిగారు.



**ఎన్నాళ్ళీ ఇన్చార్జి అవస్థలు** మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు కడమల కాల్వ గ్రామాలలో ఇన్చార్జిలే కార్యదర్శులుగా పనిచేస్తూ ఉన్నారు. ఈ రెండు గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులు ఇతర గ్రామాలకు పదోన్నతి పై వెళ్లిపోయారు. ఈర్నపాడు గ్రామపంచాయతీకి సోమయాజుల పల్లె కార్యదర్శిని, కడమల కాలువకు వెంగల్ రెడ్డి పేట కార్యదర్శి ఇన్చార్జిగా నియమించారు. దాదాపు నాలుగు నెలల కాలం నుండి రెండు పంచాయతీలలో ఇన్చార్జిలే కాలం నెట్టుకుంటూ వస్తూ ఉన్నారు. అదీకాక రెండు సమస్యాత్మక గ్రామాలు కావడంతో, పన్నువసుళ్ల తో పాటు వివిధ సర్వేలు నిర్వహించడం కూడా కష్టసాధ్యంగా మారింది. గతంలో కార్యదర్శులుగా పనిచేసిన వారి స్థానంలో కొత్తగా కార్యదర్శులను నియమించకపోవడంతో పాటు, ఇతర గ్రామాల కార్యదర్శులను ఇన్చార్జిలుగా వేయటం వల్ల అదనపు విధులతో వీరిద్దరూ అల్లాడిపోతున్నారు. మార్చి 15 తేదీ లోపల ఇంటి పని వస్తువులు 100% పూర్తి చేయాలన్న అధికారులు లక్ష్యాన్ని నిర్ణయించడంతో కార్యదర్శులు పన్నువసూళ్లలో పడి మునిగి తేలుతున్నారు.



## ఓబులేసు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



**బేతంచెర్ల మార్చి 6 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ గ్రామానికి చెందిన ఓబులేసు కుటుంబం ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువల్ల ఇందిర మహేశ్వర రెడ్డి రెండు బియ్యం ప్యాకెట్లు మరియు బి. అబ్దుల్ల నిత్యావసర వస్తువులను అందజేశారని లయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల సభ్యుడు వన్నూరు సాహెబ్ తెలియ జేశారు.

## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ బేషరుతుగా లొంగిపోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్టు పెట్టారు. ఇరాన్‌తో యుద్ధం మొదలై నేటికి 7వ రోజు కావడంతో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ లొంగిపోయిన అనంతరం దేశాన్ని ముందుకు నడిపించే నాయకత్వ ఎంపిక ఉంటుందని అన్నారు. ఆ తరువాత ఇతర మిత్రదేశాలతో కలిసి తాము ఇరాన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఇరాన్‌కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే, ఇరాన్ యుద్ధంపై ఐరోపా దేశాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ యుద్ధానికి యస్ చెప్పేది లేదని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంఛెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఒక అసాధారణ తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడులకు వీలుగా స్పెయిన్ దక్షిణ భాగంలో సైనిక స్థావరాలను కలిసి నిర్వహిద్దామన్న ట్రంప్ ఆఫర్‌ను కూడా ప్రధాని శాంఛెజ్ తిరస్కరించారు.

# బేతంచెర్ల పట్టణంలో గడప గడపకు సీపీఐ విరాళాల సేకరణ





## నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు ఒక ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలి -సీపీఐ.

**బేతంచెర్ల మార్చి 6 ( నంది పత్రిక ).** బేతంచర్ల మండలంలోని ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. భవిష్యత్తులో చేపట్టబోయే ప్రజా పోరాటాల బలోపేతం కోసం,భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా,బేతంచెర్ల పట్టణంలో శుక్రవారం నిధుల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ నేతృత్వంలో,పార్టీ శ్రేణులు పట్టణంలో వర్తక, వ్యాపార సంస్థల నుండి, ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే సిపిఐ పార్టీకి మండల ప్రజలు, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు, యువకులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, విరివిగా విరాళాలు ఇచ్చి, ప్రజా పోరాటాలకు తమ మద్దతు ఇవ్వాలని, భారత దేశ చరిత్ర పుటల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన సైద్ధాంతిక పోరాట పటిమ గలిగిన,ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. 1925-2026 వరకు 101ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో దేశంలో అనేక ముళ్ల దారులను దాటుకుని, ఎర్రపూల వనాలను ఆవిష్కరించిందని తెలిపారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి, బానిసత్వాలకు వ్యతిరేకంగా భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం సంగ్రామం నడిపిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీయేనని, జమిందారీ, జాగీర్దారీ,సంస్థానాలను, రజాకార్ల దురాగతాలను దునుమాడిందని గుర్తు చేశారు. వెట్టిచాకిరీ విముక్తి కొరకు, కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సీపీఐ నిర్వహించిందని, ఈ శతాబ్దకాలంలో అనేక పోరాటాలు, ఎన్నోత్యాగాలు, ఎంతో మంది అమర వీరుల రక్త తర్పణతో ఎన్నెన్నో విజయాలు సాధించి,భారతదేశ రాజకీయ చరిత్రలో సీపీఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిమెంట్ నగర్ రాముడు, బాలు, గోపి, పెంచలయ్య, చిన్నగోపి, బుజ్జి, వెంకటేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి

### కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు, నంది పత్రిక.....** తల్లిదండ్రులు పడే కష్టాలను గుర్తించి, విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివి కర్నూలు జిల్లాకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.నగరం లోని కిసాన్ ఘాట్ వద్ద ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో వీూ.(రూా) నిధులతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు మంజూరైన బస్సును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తను ఎంపీగా గెలిచిన తర్వాత, సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్, సిబ్బంది వచ్చి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే నర్సింగ్ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఒక బస్సు కావాలని అడగడం జరిగిందన్నారు. ఆ రోజు ఇచ్చిన హామీలో భాగంగా ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద బస్సును శాంక్షన్ చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుండి ఎంతో మంది విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారు కాబట్టి, ప్రతి ఒక్కరూ ఈ బస్సును చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల ఇచ్చే సలహాలను పాటిస్తూ చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కర్నూలు మెడికల్ కళాశాలకు కూడా బస్సు కావాలని కోరడం జరిగిందని, వచ్చే బడ్జెట్‌లో మెడికల్ కాలేజీకి తప్పకుండా నిధులు కేటాయించి బస్సు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో ఈ కాలేజీకి ఏ అవసరం ఉన్నా తన వంతు సహకారం అందిస్తానన్నారు.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ క్లినికల్ ట్రైనింగ్, ఇతర విద్యా పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళే విద్యార్థులకు ఈ బస్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్, సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# కొడుకుకి పునర్జన్మిచ్చిన తండ్రి

## రక్తం గ్రూప్ లు వేరైన కిమ్స్ కర్నూలులో విజయవంతంగా కిడ్నీ మార్పిడి రాయలసీమలోనే అత్యాధునిక సదుపాయాలతో అరుదైన శస్త్రచికిత్స




**కర్నూలు, నంది పత్రిక.....** ఏళ్ల క్రిత్రం ఆ తండ్రి కొడుకుకి జన్మిచ్చాడు, తిరగి 28 ఏళ్ల తర్వాత మళ్లీ పునర్జనిచ్చాడు. ఇందుకు వేదికైంది కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు. రక్తం గ్రూప్ సరిపోకపోయినా కిడ్నీ మార్పిడి చేయడం సాధ్యమని కిమ్స్ హాస్పిటల్ కర్నూల్ వైద్యులు మరోసారి నిరూపించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం అల్లుగుండు గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు మధుకృష్ణకు ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌ను విజయవంతంగా నిర్వహించారు. మధుకృష్ణకు 2025లో కిడ్నీ వైఫల్యం (కిడ్నీ ఫెయిల్యూర్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అతని రక్తగ్రూప్ ూూ+ పాజిటివ్ కాగా, కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చిన తండ్రి గోరంట్ల గారి రక్తగ్రూప్ ూదీ+ పాజిటివ్ కావడంతో రక్తగ్రూప్ సరిపోలలేదు. దీంతో కర్నూలు, హైదరాబాద్ ప్రాంతాల్లోని పలు ఆసుపత్రులను సంప్రదించినా కిడ్నీ మార్పిడి సాధ్యం కాలేదు.అయితే 2025 నవంబర్‌లో కిమ్స్ హాస్పిటల్ కర్నూలుకు వచ్చి నెఫ్రాలజిస్టు మరియు ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డా. కె. అనంతరావును సంప్రదించారు. రోగిని పూర్తిగా పరిశీలించిన అనంతరం ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయవచ్చని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో ప్రత్యేక వైద్యపద్ధతులు అనుసరించి ఫిబ్రవరి 13, 2026న కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ఫిబ్రవరి 21న రోగిని డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం బాగుండగా, సీరమ్ క్రియాటినిన్ స్థాయి 1 ఎప్ర/ఎళ్రీగా ఉంది.ఈ శస్త్రచికిత్సలో డా. కె. అనంతరావు, డా. వై. మనోజ్ కుమార్, డా. ఉమా మహేశ్వరరావు, డా. అక్తర్, డా. భువనేశ్వరి తదితర వైద్యుల బృందం పాల్గొన్నారు. ఈ శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. అనంతరావు.

రక్తగ్రూప్ సరిపోని పరిస్థితుల్లో కిడ్నీ మార్పిడి చేయడం సాంకేతికంగా చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ముందుగా రోగి శరీరంలో ఉన్న యాంటీబాడీలను తగ్గించే ప్రత్యేక చికిత్స (డీసెన్సిటైజేషన్) చేయాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్లను నివారించేందుకు వ్యాక్సిన్లు ఇవ్వడంతో పాటు, కొత్త యాంటీబాడీలు ఏర్పడకుండా ఉండేందుకు రిటుక్సిమాబ్ అనే ఇంజెక్షన్ ఇస్తారు. అలాగే శరీరంలో ఉన్న యాంటీబాడీలను తొలగించేందుకు ప్లాస్మా ఎక్స్ఛేంజ్ వంటి ప్రక్రియలు నిర్వహిస్తారు. యాంటీబాడీ స్థాయి 1:4 కంటే తక్కువకు వచ్చిన తర్వాతే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేపడతారు. ఇలాంటి అత్యాధునిక చికిత్సలు, సదుపాయాలు చాలా పెద్ద ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉండవు. అయితే ప్రస్తుతం ఈ అన్ని సదుపాయాలు కిమ్స్ హాస్పిటల్ కర్నూల్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కిమ్స్ హాస్పిటల్ కర్నూలులో ఇప్పటివరకు 80కు పైగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. వీటిలో పిల్లలకు చేసిన మార్పిడి, స్వాప్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఏబీఓ ఇన్‌కంపాటిబుల్ ట్రాన్స్‌ప్లాంట్లు, కెడావర్ ట్రాన్స్‌ప్లాంట్లు మరియు హైరిస్క్ ట్రాన్స్‌ప్లాంట్లు ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలోని కిడ్నీ రోగులకు ఇది ఒక మంచి అవకాశం. కిడ్నీ మార్పిడి కోసం మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇప్పుడు కర్నూలులోనే అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# వేసవికి ముందస్తు ఉపశమన చర్యలు

### కూడళ్లలో హరిత పందిర్లు, చలివేంద్రాల ఏర్పాటు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



**కర్నూలు నంది పత్రిక.....** ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఎండ నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పాయింట్ల వద్ద హరిత పందిళ్లు (గ్రీన్ షేడ్ నెట్స్) ఏర్పాటు చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ నుండి బళ్లారి చౌరస్తా వరకు ఉన్న ప్రధాన కూడళ్లు, వెంకటరమణ కాలనీలో ట్రాఫిక్ పాయింట్లు, నగరపాలక సంస్థ తాత్కాలిక కార్యాలయం వద్ద పార్కింగ్ ప్రదేశం వంటి చోట్ల హరిత పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాల ఏర్పాటుకు సైతం చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. కాన్ఫరెన్స్‌లో ఎస్ఈ రమణమూర్తి, డిఈలు, ఏఈలు ఉన్నారు.

# పేద కుటుంబ యజమాని మృతి

### ఆర్థిక సహాయం చేసిన కంపరాజు రాజేష్ గౌడ్.



**శిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అటవీ సమీప గ్రామం అయినటువంటి మహదేవపురంలో పేద కుటుంబానికి కి చెందిన ఇసుకపల్లి బాలస్వామి మృతి చెందగా బాదిత కుటుంబ సభ్యులను కంపరాజు రాజేష్ గౌడ్ పరామర్శించారు. బాలస్వామి మార్చి ఒకటిన అనారోగ్య కారణాల వల్ల మరణించగా నాటి సమయంలో రాజేష్ గౌడ్ మరియు కుటుంబ సభ్యులు ఇతర రాష్ట్రాలలో ఉన్నందున బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించలేకపోయారని నేడు స్వగ్రామం అయినటువంటి మహాదేవపురానికి చేరుకున్న కంపరాజు రాజేశ్ గౌడ్ గారు మృతి చెందిన బాలస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదు అందించారు. భార్య బిడ్డలను కుటుంబాన్ని పోషించాల్సిన చిన్న వయసులోనే బాలస్వామి మృతి చెందడం బాధాకరమైన విషయం అని రాజేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ యజమానిని కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్నటువంటి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. ఆపదలో చేసే గోరంత సహాయం కొండంత వెసలు బాటును జీవించే మనోధైర్యాన్ని కల్పిస్తుందని మానవతా దృక్పథంతో స్పందించిన రాజేష్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు.

# గడప గడపకు సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రామాంజనేయులు పిలుపు.




**కర్నూలు నంది పత్రిక.....** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు జిల్లా సమితి సభ్యుల సమావేశం నేడు కర్నూల్లోని సి.ఆర్.భవనం నందు కె. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రామాంజనేయులు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య ,ఆవుల శేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరై ప్రసంగించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సరిస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటాల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుని, ప్రజల నుండి విరాళాలను సేకరించడానికి గడపగడపకు సిపిఐ పేరుతో ప్రజల నుండి విరాళాలు సేకరించాలని కర్నూలు జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగు గడపగడపకు సిపిఐ కార్యక్రమా న్ని పార్టీ అన్ని స్థాయిలో ఉన్నటువంటి నాయకత్వం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. వెనుజులా దేశ అధ్యక్షు బంధిచేసి ఇరాన్ పై దాడులు నిర్వహించి ఆ దేశ అధ్యక్షున్ని చంపించినటువంటి అమెరికా దేశ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏమి మాట్లాడకపోవడం చాలా బాధాకరమైన విషయం అని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని కుటుంబ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుపేదలకు ఇల్లు లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఆ ఊసే ఎత్తడం లేదని అందుకే సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈ నెల 24వ తేదీన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని, ప్రధాన డిమాండ్లతో జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి ఆందోళన చేయాలని వారు పిలుపునిచ్చారు.మరియు రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి పెండింగ్లో ఉన్నటువంటి వేదవతి ఉంద్రేవుల. =ఖూ కుడికాలువ పందికొన రిజర్వాయర్ కాలువల నిర్మాణము అందరినీవా కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు నిరసనలు సదస్సులు నిర్వహించి ప్రజల్ని పోరాటాలకు సిద్ధం చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా ప్రాజెక్టులు బాధ్యత నాది అని చెప్పి బడ్జెట్లో ప్రాజెక్టులకు నిధులు కేటాయించుకోవడం ఎంతవరకు సమంజసమని, వారు ప్రభు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పెండింగ్ ప్రాజెక్టుల కు బడ్జెట్ లో నిధులు కేటాయించేంతవరకు పోరాటాలు కొనసాగించేందుకు పోరాటాలు కొనసాగిస్తుందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఎ దీ + రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి గ్రామీణ పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ూ. ము నేప్ప, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ూ.భీమలింగప్ప, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం,నబి రసూల్,డి. రాజాసాహెబ్,కారుమంచి బి. రంగన్న జి.చంద్రశేఖర్ దీ. విరూపాక్షి జి.భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగిసి పడిన మంటలు - తెగిన ఉద్యుత్ వైర్లు.

**బేతంచెర్ల మార్చి 6 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నుండి బనగాన పల్లెకు పోవు రహదారి లో ఉన్న చెలిమ దగ్గర రోడ్డు సమీపంలో భారీ ఎత్తున మంటలు చెల రేగాయి. ఆప్రాంత మంతయు దట్టమైన పొగ అల్లుకు పోయింది. ఎగిసి పడిన మంటల వల్ల కరెంట్ తీగలు తెగి పడ్డాయని డ్రైవర్లు భయాందోళనకు గురై వాహనాలను ఆపారు.ట్రాఫిక్ జామ్ అయ్యింది. బేతంచెర్ల మండల స్థాయి అధికారులు ఈ విషయంను విద్యుత్ అధికారులకు తెలిపారు. బేతంచెర్ల మండల విద్యుత్ అధికారి శ్రీనివాసులు వెంటనే స్పాట్ కు బయలు దేరి అక్కడున్న విద్యుత్ లైన్ తీగలను పరిశీలించి, విద్యుత్ తీగలను సరిచేశారు.అంతటితో సమస్య పరిష్కారమయ్యింది.





# రోడ్డు ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలి






## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, నంది పత్రిక....రోడ్డు ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, సత్ ప్రవర్తనతో మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం ఏ.పి.ఎస్. ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ సంస్థలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించడంలో ఆర్టీసీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.. డ్రైవర్లు సత్ ప్రవర్తనతో మెలగుతూ ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా, గౌరవంతో సేవలు అందించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించిన కలెక్టర్, కొంతమంది డ్రైవర్లు వంతెనలపై, రహదారులపై ఓవర్‌టేక్ చేయడం ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. నిబంధనలను తప్పకుండా పాటిస్తూ రాష్ డ్రైవింగ్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన కుటుంబాన్ని మాత్రమే కాదు, బస్సులో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి కుటుంబ భద్రతను కూడా గుర్తుంచుకుని బాధ్యతాయుతంగా వాహనం నడపాలని అన్నారు. ఇటీవల జరిగిన చిన్నటేకూరు బస్సు ప్రమాదం తనను కలచివేసిందని పేర్కొన్న కలెక్టర్, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రతి నెలా సుమారు 25 నుండి 30 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో ఎక్కువ మంది యువత ఉండటం ఆందోళనకరమని తెలిపారు. అందువల్ల ఓవర్ స్పీడ్‌కు వెళ్లకుండా నిర్ణీత వేగంతోనే వాహనాలు నడపాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా బస్సులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. ప్రజల్లో ఆర్టీసీకి మంచి పేరు రావాలంటే సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.అలాగే బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, త్రాగునీరు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఆర్.టి.సి పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ విషయంలో లోపాలు గుర్తించినందుకు ఎమ్మిగనూరు డిపో మేనేజర్‌పై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని హెచ్చరించారు.డ్రైవర్ల సంక్షేమానికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ప్రయాణ సౌకర్యం అందించడంలో ఆర్టీసీ డ్రైవర్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. పి రాఘవ కుమార్, రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా ఈ వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నంది పత్రిక... .ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా హ్యూం (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో హ్యూం (హ్యూమన్ పాపిల్లోమావైరస్ వ్యాక్సిన్) క్యాంపెయిన్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాణాంతకమైన సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా హ్యూం (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. 14 ఏళ్లు నిండి, 15వ ఏట అడుగుపెట్టే (14వ పుట్టినరోజు జరుపుకొని 15వ పుట్టినరోజుకు ముందున్న) బాలికలందరికీ ఈ వ్యాక్సిన్ వేయబడుతుందన్నారు. 'గార్డాసిల్-4' వ్యాక్సిన్‌ను 0.5 ఎఱ్రీ మోతాదులో ఎడమ చేతికి వేస్తారన్నారు. వయస్సు నిర్ధారణ కోసం ఆధార్ కార్డు మరియు తల్లిదండ్రుల నుంచి సమ్మతి పత్ర తప్పనిసరన్నారు. టీకా వేయించుకునే వారు 'ఖ-ౌఙఅ' పోర్టల్ లేదా స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టీకా వేయించుకోవడానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆహారం తిని రావాలన్నారు. టీకా వేసుకున్న తర్వాత 30 నిమిషాల పాటు ఆరోగ్య కేంద్రంలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 19,704 మంది బాలికలను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ క్యాంపెయిన్ సుమారు 3 నెలల పాటు కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో డా.భాస్కర్ రాజు, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, డి సి హెచ్ ఎస్ డా. జాఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.



కర్నూలు, నంది పత్రిక... జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంతో పాటు మైనింగ్‌కు సంబంధించిన అనుమతులను నిబంధనల ప్రకారం మంజూరు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, మైనింగ్, అటవీ, పోలీస్ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సహజ వనరులను సంరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, అక్రమంగా మైనింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే గుర్తించి అడ్డుకోవాలని, ఇందుకు రెవెన్యూ, మైనింగ్, అటవీ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మైనింగ్ అనుమతుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారి తేజస్వీ, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఉసేన్ సాహెబ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దిలీప్ మృతిపై హ్యూమన్ రైట్స్ ఫైర్ - రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా విచారణ చేయాలి







## బాధిత కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలని విజ్ఞప్తి

కాశినయన, మార్చి 6( నంది పత్రిక ):కాశినాయన మండలం గంగన్నపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు కందుల దిలీప్ మృతి ఘటనపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నాయకులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పోరుమామిళ్ల చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, జాయింట్ సెక్రటరీ సాగర్, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్ శుక్రవారం గంగన్నపల్లి గ్రామానికి వెళ్లి దిలీప్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు దిలీప్ తల్లి, అన్న మరియు బంధువులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం ఇది ఆత్మహత్య కాదని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దిలీప్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారని అనుమానం వ్యక్తం చేశారు.నేర స్థలాన్ని కూడా పరిశీలించిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు అక్కడ పరిస్థితులు చూస్తే దిలీప్ తనంతట తానే పెట్రోల్ పోసుకున్నట్లు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఎవరో పెట్రోల్ చల్లి అగ్గి ముట్టించినట్లు అనిపిస్తోందని తెలిపారు.అగ్గిపెట్టిన తర్వాత తీవ్ర గాయాలతో దిలీప్ సమీపంలో ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్లాడని సమాచారం. అక్కడ ఉన్న స్వామికి "నాయనపల్లికి చెందిన వారు పెట్రోల్ పోసి నిప్పంటించారు" అని చెప్పినట్లు తెలుస్తోంది. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో దిలీప్‌ను అంబులెన్స్‌లో పోరుమామిళ్ల ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం కడపకు, అక్కడి నుంచి తిరుపతికి తరలిస్తుండగా దిలీప్ మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై స్పందించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నాయకులు, ఇది సాధారణ ఘటన కాదని, పెట్రోల్ పోసి హత్య చేసిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి నిజాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు.దిలీప్ కుటుంబం అత్యంత పేదదని, తండ్రి లేకపోవడం, తల్లి పక్షవాతం వల్ల మాట్లాడలేని పరిస్థితిలో ఉండడం వల్ల కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. ఈ విషయంలో పోలీసు వారు కానీ, కనీసం రాజకీయ నాయకులు గాని ఇందులో ఎలాంటి అన్యాయం లేకుండా న్యాయపరంగా విచారించి చర్య చర్య తీసుకోవాలి. ఈ వివాదాస్పదమైన విచారణలో పోలీస్ అధికారులపై వీరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు కాబట్టి అనుమానాలకు తావు లేకుండా జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు మంచిగా ఇన్వెస్టిగేషన్ చేసి నిజాయితీగా నిరూపణ చేసి ఈ పేద దళితునికి పోలీసు అధికారులు న్యాయం చేయాలి.

ఈ విషయంలో రాష్ట్రం ముఖ్యమంత్రి గానీ, సమ్మతిత అధికారులు గానీ, డీజీ గారు అందరు ఈ కేసును పరిశీలించి న్యాయం చేయాలని ఆల్ ఇండియా సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసిన ఎంఆర్ఓ ధోని ఆల్ఫ్రెడ్





రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 6 (నంది పత్రిక): రుద్రవరం మండలం కేంద్రంలోని ఆళ్లగడ్డ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్, శివాలయం దగ్గర గల జంబులమ్మ మినరల్ వాటర్ ప్లాంట్ మరియు ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర గల జి.పి. మినరల్ వాటర్ ప్లాంట్లను ఎంఆర్ఓ ధోని ఆల్ఫ్రెడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు గ్రామ వీఆర్వో సంజీవరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నీటి శుద్ధి విషయంలో ప్లాంట్ యజమానులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్లాంట్లలో ఫిల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీటిలోని టిడిఎస్ స్థాయిని ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు నిర్వహించాలని ఆదేశించారు. ప్లాంట్ ఆవరణను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి క్యాన్లను కడిగే విషయంలో అశ్రద్ధ వహించకూడదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరిస్తూ, ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని ఆయన కోరారు.



# ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లుగా ఎంపికైన అభ్యర్థులకు దేహదారుఢ్య మరియు మెడికల్ పరీక్షలు.



కర్నూలు నంది పత్రిక.... ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో జోన్ -4 కర్నూలు జోన్ కు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లుగా ఎంపిక కాబడిన 42 మంది అభ్యర్థులకు గాను ఈరోజు 20 మందికి కర్నూలు డిప్యూటీ కమిషనర్ . పి. శ్రీదేవి మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంతరావు సమక్షంలో ఈరోజు హాజరైన 20 మంది అభ్యర్థులకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ జావిద్ మరియు వారి బృందము దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వివిధ రకాల వైద్య పరీక్షలునిర్వహించడం జరిగింది. మిగతా 22 మంది అభ్యర్థులకు గాను రేపు దేహదారుఢ్య మరియు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో ఏ. ఇ ఎస్. లు రాజశేఖర్ గౌడ్ మరియు రామకృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్లు చంద్రహాస్ మరియు కె.ఆర్ రాజేంద్రప్రసాద్, లు పాల్గొన్నారు.

# విజయవాడ ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

:ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా- 2026 ను ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు విజయవాడ ప్రభుత్వ ఐటిఐ నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా - 2026 లో వివిధ కంపెనీలు హాజరై అర్హులైన ఐటిఐ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అయన తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు గత ఏడాది (2025) తుది సంవత్సరం పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరూ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు. 10వ తరగతి, ఐటిఐ మార్కుల మెమోలు, ఎస్ టి సి సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం మొత్తం మూడు సెట్లు జిరాక్స్ కాపీలు ఒరిజినల్ లతో కూడి అభ్యర్థులు మేళాకు తీసుకురావాలని తెలిపారు.

# మార్కెట్ యార్డ్ సెక్రటరీ కల్పనా బదిలీ...

## ఇంచార్జ్ సెక్రటరీగా ఎస్ వి శేషి రెడ్డి కి బాధ్యతలు అప్పగింత..





నంద్యాల బ్యూరో, మార్చి 06(నంది పత్రిక):- నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీ కల్పనా ను బదిలీ చేస్తూ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ను తక్షణమే మార్కెటింగ్ శాఖ లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అలాగే కల్పనా స్థానంలో అక్కడే అసిస్టెంట్ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ వి శేషి రెడ్డి కి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఇంచార్జ్ సెక్రటరీ గా బాధ్యతలు అప్పగిస్తూ మార్కెటింగ్ స్టేట్ డైరెక్టర్ ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.కల్పనా బదిలీ కావడానికి పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. టీడీపీ ప్రభుత్వం వచ్చాక సెక్రటరీ కల్పనా అనుకూలంగా లేకపోవడం, నూతన చైర్మన్ గా గూటుపల్లి హరిబాబు మధ్య సెక్రటరీ కి పోసుగకపోవడంవంటి కారణాలు కాగా ఇటీవల కాలంలో సెక్రటరీ ఛాంబర్ ను చైర్మన్ ఛాంబర్ లోకి మార్చడం పై దుమారం లేచింది. తనకు తెలియకుండా చైర్మన్ కు కేటాయించడం పట్లకూడా ఆమె గుస్సాగా ఉండటం చైర్మన్ కు ఆమెకు మధ్య విభేదాలు పెరగడం వంటి కారణాలు ఆమె బదిలీకి దారి తీసినట్లు తెలుస్తుంది.

# అసోంలో కూలిన సుఖోయ్ యుద్ధవిమానం

అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ జెట్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు. అస్సాంలో ప్రమాదం జరగడానికి ఒక రోజు ముందు తన కొడుకుతో మాట్లాడినట్లు రవీంద్ర తెలిపారు. ఇంతలోనే ఇలా జరిగిందంటూ కన్నీరమున్నీరయ్యారు. తన కొడుకు భారత వైమానిక దళంలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వేష్ ఎప్పుడు మాట్లాడినా యుద్ధ విమానాలను నడిపిన తన అనుభవాన్ని, ఐఏఎఫ్ జెట్‌ల వేగం గురించి ఎంతో ఆసక్తిగా చెబుతుండేవాడని..

# తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి



### ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయి, రైతులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు నంది పత్రిక.......నేచురల్ ఫార్మింగ్ అడ్వైజర్ చెప్పిన ప్రకారం, ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉండబోతోందని, దీనివల్ల ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, వర్షపాతం కూడా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఆయిల్ సీడ్స్ మిషన్ మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్కువ నీటితో పండే ఇతర నూనె గింజలైన వేరుశనగ, సన్ ఫ్లవర్, ఆముదం, మరియు కుసుమలు వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. అదే విధంగా పొలాల్లో, ముఖ్యంగా మామిడి తోటల్లో ట్రెంచెస్ తవ్వాలన్నారు. ఎక్కువ నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో ఈ ట్రెంచెస్ తవ్వి, అందులో కూరగాయలు వంటి ఇతర పంటలు వేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలన్నారు. వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని రైతులకు ముందే తెలియజేయాలన్నారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, దానికి అనుగుణంగా సాగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఎఫ్.పి.ఓ వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించి 10 రోజులలో ఎక్కువ మంది రైతులు ఎఫ్.పి.ఓ లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో 'హాఫ్ మూన్ మోడల్'ను అమలు చేయాలని, అలాగే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పడే చిరుజల్లులను ఒడిసిపట్టి పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. ఎఫ్.పి.ఓ సభ్యులను డిజిటల్ గ్రీన్ మరియు మైస్టోర్ ప్లాట్‌ఫారమ్‌లలో నమోదు చేయడం గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ కృషి విజ్ఞాన అధికారులను ఆదేశించారు. ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విక్రయించడం వల్ల రైతులకు మెరుగైన



ధర లభిస్తుందన్నారు. అదే విధంగా వీటి గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు తమ పంటకు ఎక్కడ మంచి ధర వస్తుందో మరియు మార్కెట్ సౌకర్యాలు ఎక్కడ ఉన్నాయో తెలియజేసేలా వ్యవస్థ ఉండాలని కలెక్టర్ కృషి విజ్ఞాన అధికారులను ఆదేశించారు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా విత్తన ఉత్పత్తిని మరియు మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు.ఎన్ ఎల్ హెచ్ ఎం కింద ఎక్కువ మంది రైతులకు రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. వ్యవసాయంలో డ్రోన్ల సంఖ్యను మరియు వాటి వినియోగాన్ని గణనీయంగా పెంచాలన్నారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, ఎఫ్ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ రెండో దశ (మగ్ఫిరత్) ప్రారంభం

### - పశ్చాత్తాపంతో అల్లాహ్ క్షమను పొందుదాం హాఫిజ్ అమ్జద్ బాషా సిద్దీఖీ



నంద్యాల బ్యూరో, మార్చి06(నంది పత్రిక) నంద్యాల జిల్లా 'మజ్లిస్ ఉలమా-వ-ఐమ్మా' అధ్యక్షులు హజ్రత్ హాఫిజ్ అమ్జద్ బాషా సిద్దీఖీ గారు ముస్లిం సమాజానికి ఒక ముఖ్యమైన సందేశాన్ని విడుదల చేశారు. రంజాన్ మాసంలో అత్యంత కీలకమైన మొదటి పది రోజులు (రహ్మత్ - అల్లాహ్ కరుణ) క్షేమంగా, ఈమాన్ (విశ్వాసం) తో ముగిసి, ఇప్పుడు రెండో పది రోజులు అంటే 'మగ్ఫిరత్' (పాప క్షమాపణ) దశలోకి ప్రవేశించామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సందేశంలో ఈ క్రింది ముఖ్య విషయాలను వెల్లడించారు:గడిచిన రోజులకు కృతజ్ఞత: అల్లాహ్ దయతో మొదటి పది రోజులు ఉపవాసాలు, ప్రార్థనలతో ప్రశాంతంగా గడిచాయి. ఇందుకు మనం దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. మగ్ఫిరత్ ప్రాముఖ్యత: రెండో పది రోజులు మన పాపాలకు పశ్చాత్తాపం చెంది, అల్లాహ్ నుండి క్షమను పొందే సమయం. ప్రతి ఒక్కరూ ఈ పది రోజులను వృధా చేయకుండా 'అస్తగ్ఫార్' (క్షమాపణ వేడుకోవడం) ఎక్కువగా చదవాలి. మిగిలిన రోజులపై ఏకాగ్రత: రంజాన్ సగం గడిచిపోయిందని నిర్లక్ష్యం వహించకూడదు. మిగిలి ఉన్న రోజుల్లో నమాజులు, ఖురాన్ పఠనం మరియు దానధర్మాలను (జకాత్, సదకా) మరింత ఉత్సాహంగా నిర్వహించాలి. క్రమశిక్షణ: సమాజంలో శాంతిని నెలకొల్పుతూ, ఇతరులకు సహాయపడుతూ పవిత్ర మాసపు విలువలను కాపాడాలని ఆయన కోరారు. చివరగా, అల్లాహ్ మనందరి ఉపవాసాలను, ప్రార్థనలను స్వీకరించి, మన పాపాలను క్షమించి, ఇహపర లోకాల్లో విజయాన్ని ప్రసాదించాలని ఆయన దువా చేశారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు...





### విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం... జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధాల ప్రదర్శన... పోలీసు వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన...

కర్నూలు నంది పత్రిక...... అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఆయుధాల ప్రదర్శన ఏర్పాటు చేసి, ఆయుధాల వినియోగం మరియు వాటి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే జిల్లాలోని ఆయా పోలీసు స్టేషన్‌లలో కూడా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు.అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా తెలియజేశారు.మహిళల భద్రత కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలు, శక్తి యాప్, శక్తి టీమ్ వాట్సాప్ నెంబర్ 7993485111, పోలీసు హెల్ప్‌లైన్ డయల్ 112, మహిళల భద్రత హెల్ప్‌లైన్ 181, చైల్డ్ లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి విద్యార్థులకు వివరించారు.డాగ్ స్క్వాడ్ బృందాల పనితీరు, బైనాక్యులర్ వినియోగం గురించి ప్రదర్శన ద్వారా తెలియజేశారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, పోలీస్ విధుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయలక్ష్మి, ఆర్ఐ జావేద్, ఎస్సైలు శ్రీనివాస్, గోపినాథ్, తిమ్మయ్య, , ఎన్‌సీసీ విద్యార్థులు, నారాయణ, సిరాక్, సర్వే పల్లి రాధాక్రిష్ణ పాఠశాలల విద్యార్థి, విద్యార్థినిలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రుద్రవరంలో పారిశుధ్య పనులు.



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 6 (నంది పత్రిక): రుద్రవరం మేజర్ పంచాయతీ లో పారిశుధ్య పనులు చేపట్టినట్లు ఇన్చార్జి కార్యదర్శి రామకృష్ణ కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రుద్రవరంలోని మెయిన్ బజార్లో ఉన్న ఫారెస్ట్ బంగ్లా వెళ్లే రస్తాలో అలాగే అప్పనపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న చెత్తను తొలగించారు. ఫారెస్ట్ బంగ్లా వెళ్లే రస్తాలో ఉన్న గుంతలో పూడిక తీయించి వాటిని గ్రామ వెలుపలకు మళ్లించినట్లు కార్యదర్శి తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అధికారులకు సహకరించి చెత్త చెదారము ను డస్ట్ పిన్నులలో వెయ్యాలన్నారు. పారిశుద్ధ పనుల్లో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



### అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు

నంద్యాల క్రైం, మార్చి06(నంది పత్రిక):- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు 2026 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఉత్తర్వులతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని గురురాజా,భాష్యం, నలంద, చైతన్య మొదలగు స్కూల్ విద్యార్థులను ఆహ్వానించి వారికి పోలీస్ వారు ప్రతిరోజు వారి విధులలో భాగంగా ఉపయోగించే ఆయుధాలను వాటి పనితీరు గురించి విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు మాట్లాడుతూ 2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ (ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు, చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలు, కొత్త చట్టాలు ముఖ్యంగా ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుర్వినియోగం వాటిని వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లను మరియు కళాశాలను శక్తి టీం బృందాలు సందర్శించి శక్తి యాప్ పై అవగాహన కల్పించడంతో పాటు శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత,ప్రయోజనాల గురించి, సమాజంలో మహిళలు చిన్నపిల్లలపై జరిగే అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్ నేరాలు,బాల్యవివాహాలు, రోడ్డు ప్రమాదాలు, ఫోక్సో చట్టాలు, కొత్త చట్టాలపై మరియు మహిళల భద్రత, మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ క్రైమ్ నేరాలపై సంబంధిత అధికారులు వారి సిబ్బంది సహాయంతో విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించడంతో పాటు ఎవరైనా సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీతో పాటు మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం, రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్, ఆర్ ఎస్ ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఏఆర్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# అరకు కాఫీ షాపును ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నంది పత్రిక.... అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... నగరంలోని పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అరకు కాఫీ షాపు ను ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ అరకు కాఫీ ప్రాముఖ్యతను పెంచడానికి ప్రభుత్వం ఇప్పటికే పార్లమెంట్ ప్రాంగణంలో మరియు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారని, అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లలో కూడా స్టాల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు..ప్రతి ఒక్కరు రుచికరమైన అరకు కాఫీని తాగి గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచాలని ఆయన కోరారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి తులసి దేవి , తదితరులు పాల్గొన్నారు...



# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయండి





## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**డోన్/నంద్యాల, మార్చి 06(నంది పత్రిక):-** ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా స్థాయి అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా కొత్త బురుజు గ్రామానికి వెళ్లే గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల వెంట చెత్త కుప్పలు, ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలు కనిపిస్తున్నాయని పేర్కొంటూ వాటిని తక్షణమే తొలగించి శుభ్రతను కాపాడాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉన్నందున కొత్త బురుజు గ్రామం పూర్తిగా శుభ్రంగా, సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ విభాగం వద్ద తగిన సంఖ్యలో సిబ్బంది ఉన్నందున పరిశుభ్రత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కమ్యూనికేషన్ సదుపాయాల కోసం బీఎస్ఎన్ఎల్ ద్వారా 26 కిలోమీటర్ల లైన్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాలుగు ప్రదేశాల్లో కూల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి క్యాంపులో తాగునీరు, ఆర్వో వాటర్, ప్లాస్టిక్ గ్లాసులు, డస్ట్ బిన్ లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా ప్రత్యేకతలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డోన్ ప్రాంతం మైనింగ్, హార్టికల్చర్ మరియు నీటి కొరత ప్రాంతంగా గుర్తింపు పొందినందున మొదటి స్టాల్ లో ఈ అంశాలను ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో అరటి సాగు సహా ఇతర ప్రధాన పంటల వివరాలను కూడా ప్రదర్శించాలన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా బెలుం గుహలు మరియు వాల్మీకి గుహల గురించి వివరాలు, వీడియో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొదటి స్టాల్‌ను జిల్లా మరియు డోన్ ప్రాంత ప్రత్యేకతలపై, రెండవ స్టాల్‌ను వెంగలంపల్లె గ్రామ అభివృద్ధిపై, మూడవ స్టాల్‌ను సాసా కార్యక్రమంపై, నాలుగవ స్టాల్‌ను పి4 బంగారు కుటుంబం పథకంపై ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి స్టాల్ వద్ద వివరణ ఇచ్చేందుకు ఇద్దరు లేదా ముగ్గురు అధికారులను మాత్రమే నియమించి, వారి పేర్లను ముందుగానే ఎస్పీకి సమర్పించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం పొలాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆ సమయంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్ మరియు వ్యవసాయ సహాయకుడు మాత్రమే అక్కడ ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రత కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నాలుగు అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని, కాన్వాయ్ లో కూడా రెండు అంబులెన్సులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లలో విద్యుత్ తీగలు, వైరింగ్ వంటి అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడ్ ను దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కాన్వాయ్ కు మంచి స్థితిలో ఉన్న వాహనాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను చేపట్టాలని ఆర్టీఓ సహా సంబంధిత అధికారులకు సూచించారు.

# రక్తదాన్ మహోత్సవ్ పేరిట రక్తదాన అవగాహన కార్యక్రమాలు మార్చి 15 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహణ

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 6 నంది పత్రిక** డిఎన్నార్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చదలవాడ నాగరాణి చేతుల మీదుగా "రక్తదాన్ మహోత్సవ్" రక్తదాన అవగాహన కార్యక్రమాల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో "రక్తదాన్ మహోత్సవ్" పేరిట ఒక నెలరోజులపాటు రక్తదాన అవగాహన, రక్తదాన ప్రోత్సాహక కార్యక్రమం మార్చి 15 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛంద రక్తదాన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు అర్హత కలిగిన దాతలను రక్తదానం చేయడానికి ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్కూల్ కమిటీలు, విద్యార్థులు, విద్యా వ్యవస్థకు చెందిన అన్ని భాగస్వాములను భాగస్వామ్యం చేయడం ద్వారా రక్తదానం ద్వారా ప్రాణాలను రక్షించే మానవతా సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యాశాఖలో అధిక సంఖ్యలో సిబ్బంది ఉండటం వలన జిల్లాలో స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడంలో ఈ శాఖ ప్రముఖ పాత్ర పోషించగలదని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో రక్తదాన కార్యక్రమాలలో ముందంజలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ తానే ఒక స్వచ్ఛంద రక్తదాతగా స్ఫూర్తినిస్తూ, ఉపాధ్యాయులకు అన్ని భాగస్వాములను రక్తదానంపై చైతన్యం కల్పించాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ ఎయిడెడ్ మరియు అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఈ రక్తదాన ఉద్యమంలో పాల్గొంటాయని తెలిపారు.రెడ్ క్రాస్ పశ్చిమ గోదావరి చైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్.భద్రి రాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాయకత్వంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న వివిధ మానవతా కార్యక్రమాలను వివరించారు. ఈ రక్తదాన్ మహోత్సవ్ కార్యక్రమంలో ఉపాధ్యాయ సమాజం చురుకుగా పాల్గొని రక్తదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యాంసుందర్, సహాయ సంచాలకులు సత్యనారాయణ, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ల ప్రజాదర్బార్ లో అందిన వినతుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**10 సూత్రాలు, పీ4 కార్యక్రమాలు పూర్తి లక్ష్య సాధన చేయాలి**

**జిల్లాలోని నియోజకవర్గాలను ర్యాంకింగ్ లలో ముందుస్థాయిలో ఉండేలా చూడాలి**

**నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి**

**వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించి ప్రభుత్వ సేవలు వినియోగించుకునేలా చూడాలి**

**జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల ఇంచార్జ్ లతో జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్**

**ఏలూరు బ్యూరో చీఫ్, మార్చి , 6 : నంది పత్రిక** నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే లు నిర్వహించే 'ప్రజాదర్బార్' లో అందిన వినతులు నిర్దేశించిన సమయంలోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం ప్రజాదర్బార్ లో వినతులు పరిష్కారం, 10 సూత్రాల అమలు, పీ4 కార్యక్రమం, వాట్సాప్ గవర్నెన్స్ , అంతర్జాతీయ మహిళా దినోత్సం నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే లు ప్రజాదర్బార్ లు నిర్వహించి ప్రజల నుండి పెన్షన్లు, భూ సమస్యలు, సామజిక సమస్యలపై వినతులను స్వీకరిస్తున్నారని, వాటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్దేశించిన సమయంలోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రతీ దశలోనూ సంబంధిత సిబ్బందితో నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయ సిబ్బంది పరిశీలించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న 10 సూత్రాల కార్యక్రమాలను నూరు శాతం లక్ష్యాలను సాధించేలా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలోని ప్రతీ నియోజకవర్గ స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేలా నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా దినోత్స కార్యక్రమంలో నిర్వహించే కార్యక్రమాలపై సంబంధిత ఎమ్మెల్యేతో చర్చించి కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు . నియోజకవర్గాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ర్యాంకింగ్ ఇస్తున్న దృష్ట్యా, సిబ్బంది 10 సూత్రాల కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలు జరిగి, జిల్లాలోని ప్రతీ నియోజకవర్గం అభివృద్ధిలో ర్యాంకింగ్ లో ముందువరసలో ఉండేలా నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయ పర్యవేక్షించాలన్నారు. పీ4 కార్యక్రమంలో నూరు శాతం బంగారు కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం చేయాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగించి, ప్రజలు వినియోగించుకునేలా గ్రామ స్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ విజన్ యూనిట్ కార్యాలయాల ఇంచార్జ్ లు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే ఎటువంటి చర్యలను ఉపేక్షించేది లేదు.

**ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పక్కన ఉంచే పాత వాహనాలను గుర్తించి, వెంటనే తొలగింపుకు చర్యలు తీసుకోవాలి**

**వాహన రాకపోకులకు అంతరాయం కలిగించే చర్యలను తక్షణమే నిలువరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు**

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 6, నంది పత్రిక** ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పక్కన దీర్ఘకాలంగా నిలిపి ఉంచిన పాత వాహనాలను తొలగించి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెవిన్యూ, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్ సిబ్బందిని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శుక్రవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, పోలీస్, ట్రాఫిక్ శాఖలు టీములుగా ఏర్పడి భీమవరం పట్టణంలోని జువ్వలపాలెంరోడ్డు, టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియా , టౌన్ హాల్ రోడ్డు, వివిధ కూడలిలో రోడ్ల పక్కన దీర్ఘకాలికంగా నిరుపయోగంగా ట్రాఫిక్ కు అవరోధముగా ఉన్న వివిధ రకముల 11 పాత వాహనములను ప్రోక్లైనర్ ద్వారా ఖాళీ ప్రదేశమునకు తరలించడం జరిగింది. అలాగే పట్టణంలో ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న 30 హోర్డింగులను తొలగించడం, ట్రాఫిక్ అంతరాయంగా నిలుస్తున్న ఆవులను తరలించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల పక్కన పాత వాహనాలు వదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు పారిశుధ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి అన్నారు. ప్రధాన రహదారులు, కూడళ్ళ వద్ద చాలా కాలంగా నిరుపయోగముగా వదిలివేసే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం రోడ్ల పక్కన పాత వాహనాలు వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, పట్టణ సీఐ నాగరాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ రాంబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎం.శ్రీలక్ష్మి, మున్సిపల్ ఇంజనీర్స్ తాతబ్బాయి, శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ యు బి నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి



## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**పాలకొల్లు బ్యూరో చీఫ్: మార్చి 6, నంది పత్రిక** పాలకొల్లు టౌన్ రైల్వే గేటు ఆర్ యు బి నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేసి నివేదికలను వెంటనే సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు పాలకొల్లు పట్టణంలో రైల్వే గేటు సంబంధించిన ఆర్ యు బి నిర్మాణానికి సంబంధించి శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, రెవిన్యూ, రైల్వే, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధించిన మ్యాప్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ యు బి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ మరియు భవనాలు తొలగింపులు సంబంధించిన నష్టపరిహారాలు అంచనాలను త్వరితగతిన తయారుచేసి వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అమలు వేగవంతంగా చేయడానికి అవసరమైన భూములు వివరాలు సమగ్రంగా సేకరించి నష్టపరిహారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భవనాల తొలగింపునకు ముందు చట్టబద్ధమైన ప్రక్రియను పాటించాలన్నారు. ప్రక్రియను త్వరగా పూర్తిచేసి నివేదికలను వెంటనే సమర్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.అనంతరం పాలకొల్లు తహాసిల్దార్ కార్యాలయమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాలకొల్లు టౌన్ కు సంబంధించి 22- ఎ నిషేధిత జాబితాల లో పెట్టినటు వంటి ఆస్తులుకు సంబంధించి జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంలో ఆర్డిఓ దాసిరాజు తహాసిల్దార్ వై.దుర్గా కిషోర్, ఆర్ అండ్ బి ఇఇ ఏ.శ్రీనివాస్, మున్సిపల్ రిజిస్ట్రేషన్, రైల్వే శాఖ అధికారులు ఉన్నారు. .



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ లో పురోగతి సాధించాలి

## జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




**కర్నూలు, నంది పత్రిక...** ..జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతి సాధించాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ కార్యక్రమం పురోగతిపై ఈ ఆర్వో లు, ఏ ఈ ఆర్వోలు, తదితరులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియలో జిల్లా ప్రస్తుతం తక్కువ స్థాయిలో ఉన్నట్లు మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు, ఆదోని నియోజకవర్గాల్లో మ్యాపింగ్ పనులను మరింత వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పనులు అత్యంత కీలకమైనవి అని పేర్కొంటూ, ప్రతి నియోజకవర్గంలో ఈ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎన్నికల నియోజకవర్గాల పరిధిలో ఉన్న గ్రామాలు, హాబిటేషన్లు, వార్డులు, పోలింగ్ కేంద్రాల వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మ్యాపింగ్ నిర్వహణలో గ్రామాలు, హాబిటేషన్లు, వార్డులు, పోలింగ్ స్టేషన్ల పరిమితులను స్పష్టంగా గుర్తించి నమోదు చేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అవసరమైనచోట్ల ఫీల్డ్ స్థాయిలో వెరిఫికేషన్ చేయాలన్నారు. అలాగే ప్రతి ఈ ఆర్వో తమ పరిధిలో జరుగుతున్న మ్యాపింగ్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఫీల్డ్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించిన గడువులోగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఈ ఆర్వో లు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల

**సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు**

**అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్**

సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు.

రాఘవ్ ఝున్‌ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్),

పుదారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే..

2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.

ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# మార్చి 16 నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

**చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు సమన్వయంతో 10 తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయాలి.**
**పదవ తరగతి పరీక్షలు నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులదే కీలక పాత్ర**
**మాస్ కాపీయింగ్, తదితర ఎటువంటి పొరపాటు జరిగిన చర్యలు తప్పవ్**
**విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించాలి**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం; బ్యూరో చీఫ్ మార్చి 6, నంది పత్రిక
ఈనెల16వ తేదీ నుండి జరిగే పదవ తరగతి, అపోస్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్స్, రూట్ ఆఫీసర్స్ తో విద్యాశాఖ ఆధ్వర్యంలో భీమవరం డిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియం నందు నిర్వహించిన సమావేశానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని పదో తరగతి పరీక్షలు నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను, అలాగే మార్చి 16 నుండి మార్చి 28 వరకు ఎస్ ఎస్ సి ఆపోస్ పబ్లిక్ పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు 24,166 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు, అపోస్ పరీక్షలకు 680 మంది రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహణకు 132 సెంటర్లను, ఆపోస్ కు 8 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 132 మంది చొప్పున చీఫ్ సూపర్ఇంటెండెన్స్, డిపార్ట్మెంటల్ అధికారులను, ఐదు మంది అదనపు డిపార్ట్మెంట్లు అధికారులను నియమించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణను 6 స్క్వాడ్లు తనిఖీచేయనున్నట్లు తెలిపారు. 2025 సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా 82.15 ఉత్తీర్ణత శాతాన్ని సాధించి రాష్ట్రంలో 16వ ర్యాంకులో నిలవడం జరిగిందని, ఈ సంవత్సరం మొదటి ర్యాంకు నిలిచేలా ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపర్ఇంటెండెన్స్, డిపార్ట్మెంటల్ అధికారులదే కీలకపాత్ర అని, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజ్ ఒంటివి జరగకూడదని, కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ ఇ.నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యామ్ సుందర్, ఏడి సత్యనారాయణ, డిప్యూటీ డిఈఓలు, చీఫ్ సూపర్ఇంటెండెన్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్స్, రూట్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.




# 15న కర్నూలులో గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం



నంద్యాల ప్రతినిధి. మార్చి 06 . (నంది పత్రిక ):గిరిజనుల హక్కుల పరిరక్షణ, మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్తో ఈ నెల 15-03-2026 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు కర్నూల్ నగరంలో వెంకయ్య పల్లి ఎల్లమ్మ అమ్మవారి ప్రాంగణంలో కళ్యాణ మండపం నందు గిరిజనుల ఆత్మీయ ముఖ్య నేతల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య (ఉూా) రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. ఈ సమావేశాన్ని గిరిజనులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.శుక్రవారం జిపిఎస్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కె.రాజు నాయక్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలోని లక్షలాది గిరిజనులు ఇంకా కూడు, గూడు, నీడ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేకమంది గిరిజనులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి మౌలిక గుర్తింపు పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా దూరమవుతున్నారని తెలిపారు.గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధులు సక్రమంగా వినియోగం కావాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున బలమైన ప్రాతినిధ్యం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అందుకోసం గిరిజనులు ఐక్యంగా ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో గిరిజన రాజకీయ రిజర్వేషన్ను కేవలం మన్యం ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేయడం వల్ల మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చే ప్రయత్నాలను గిరిజన సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో బంజారాలకు ఇంతవరకు సత్రం లేకపోవడం చాలా బాధాకరమన్నారు బంజారాలకు ప్రభుత్వం సత్రం ఏర్పాటు చేయాలని అన్నారు బంజారా సత్రం కార్యచరణ పై ప్రతి ఒక్క గిరిజన సంఘ నాయకులతో కలిసి కార్యచరణ కమిటీ ఏర్పాటు చేసేందుకు చర్చ వేదిక కార్యక్రమం ఉంటుందన్నారు.2026లో రాష్ట్రంలో శాసనసభ స్థానాలు 175 నుండి 225కు పెరిగే అవకాశమున్న నేపథ్యంలో, మైదాన ప్రాంత గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు ఉద్యోగ రంగాలలో సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని గిరిజన సంఘాల నాయకులు, మేధావులు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాజు నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయండి



**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంది పత్రిక –డోన్ ఈ నెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన జరగనున్న నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల ఏర్పాట్లను సమగ్రంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా స్థాయి అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా కొత్త బురుజు గ్రామానికి వెళ్లే గ్రామాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల వెంట చెత్త కుప్పలు, ప్లాస్టిక్ కవర్లు, మద్యం సీసాలు కనిపిస్తున్నాయని పేర్కొంటూ వాటిని తక్షణమే తొలగించి శుభ్రతను కాపాడాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆకస్మికంగా సందర్శించే అవకాశం ఉన్నందున కొత్త బురుజు గ్రామం పూర్తిగా శుభ్రంగా, సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ విభాగం వద్ద తగిన సంఖ్యలో సిబ్బంది ఉన్నందున పరిశుభ్రత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కమ్యూనికేషన్ సదుపాయాల కోసం బీఎస్ఎన్ఎల్ ద్వారా 26 కిలోమీటర్ల లైన్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాలుగు ప్రదేశాల్లో కూల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి క్యాంపులో తాగునీరు, ఆర్వో వాటర్, ప్లాస్టిక్ గ్లాసులు, డస్ట్ బిన్ లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా ప్రత్యేకతలను ప్రతిబింబించే విధంగా ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డోన్ ప్రాంతం మైనింగ్, హార్టికల్చర్ మరియు నీటి కొరత ప్రాంతంగా గుర్తింపు పొందినందున మొదటి స్టాల్ లో ఈ అంశాలను ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో అరటి సాగు సహా ఇతర ప్రధాన పంటల వివరాలను కూడా ప్రదర్శించాలన్నారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా బెలుం గుహలు మరియు వాల్మీకి గుహల గురించి వివరాలు, వీడియో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. మొదటి స్టాల్ను జిల్లా మరియు డోన్ ప్రాంత ప్రత్యేకతలపై, రెండవ స్టాల్ను వెంగలంపల్లె గ్రామ అభివృద్ధిపై, మూడవ స్టాల్ను సాసా కార్యక్రమంపై, నాలుగవ స్టాల్ను పి4 బంగారు కుటుంబం పథకంపై ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి స్టాల్ వద్ద వివరణ ఇచ్చేందుకు ఇద్దరు లేదా ముగ్గురు అధికారులను మాత్రమే నియమించి, వారి పేర్లను ముందుగానే ఎస్పీకి సమర్పించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం పొలాన్ని సందర్శించే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆ సమయంలో విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్ మరియు వ్యవసాయ సహాయకుడు మాత్రమే అక్కడ ఉండాలని తెలిపారు. రైతులకు సంబంధించిన వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రత కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నాలుగు



అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని, కాన్వాయ్ లో కూడా రెండు అంబులెన్సులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లలో విద్యుత్ తీగలు, వైరింగ్ వంటి అంశాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లోడ్ ను దృష్టిలో ఉంచుకుని తగిన విధంగా విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే పార్కింగ్ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, కాన్వాయ్ కు మంచి స్థితిలో ఉన్న వాహనాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను చేపట్టాలని ఆర్టీఓ సహా సంబంధిత అధికారులకు సూచించారు.



# జాతీయ లోక్ ఆదాలత్ సద్వినియోగంపై కక్షిదారులకు అవగాహన కల్పించండి.

**మార్చి 14న జాతీయ లోక్ ఆదాలత్. - అధికారులతో సమీక్ష సమావేశం.**

**జూనియర్ సివిల్ జడ్జి వి దివ్య**



నందికొట్కూరు మర్చి 6(నంది పత్రిక ) మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమము విజయవంతం పై జూనియర్ సివిల్ జడ్జి వి దివ్య శుక్రవారం స్థానిక కోర్ట్ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయలోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ అయ్యే సివిల్ మరియు క్రిమినల్ తగాదాలలో ఇరుపక్షలతో మాట్లాడి రాజి అయ్యే విధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని జడ్జి వి.దివ్య పోలీస్ మరియు బ్యాంక్ అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదరత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు,చదువుపై శ్రద్ధ వహించాలి డాక్టర్ సింధుజ

**మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన**




మహానంది మార్చి 06 (నంది పత్రిక):- శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని సైకియాట్రిస్ట్ డాక్టర్ సింధుజ ఓంకారం పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, పొగాకు రహిత జీవనం,మానసిక ఆరోగ్యం అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ..విద్యార్థి దశలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, వైఫల్యాలను తట్టుకునే శక్తిని పెంపొందించు కోవాలని సూచించారు.మనోబలం ఉన్న వ్యక్తి ఎప్పటికీ వ్యసనాల వైపు వెళ్లడు అని, మానసిక సమస్యలను దాచకుండా నిపుణుల సలహాలు తీసుకోవాలని కోరారు. మత్తు పదార్థాలు, పొగాకు వాడకం వల్ల మెదడు పనితీరు ఎలా దెబ్బతింటుందో వివరించారు. పొగాకు వల్ల కలిగే ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల విద్యార్థులను అప్రమత్తం చేశారు. సామాజిక మాధ్యమాల ప్రభావంతోనో లేదా స్నేహితుల ఒత్తిడితోనో అలవాటు చేసుకునే చిన్న వ్యసనం జీవితాన్నే నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల మానసిక వికాసానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అండగా ఉండాలని వారు పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు మాట్లాడుతూ.. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, క్రీడలు, చదువుపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను డాక్టర్ సింధుజ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, సలీం,విద్యార్థులు పాల్గొన్నారు.



# తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి



**ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయి, రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, నంది పత్రిక.....నేచురల్ ఫార్మింగ్ అడ్వైజర్ చెప్పిన ప్రకారం, ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం ఉండబోతోందని, దీనివల్ల ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, వర్షపాతం కూడా తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఆయిల్ సీడ్స్ మిషన్ మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్కువ నీటితో పండే ఇతర నూనె గింజలైన వేరుశనగ, సన్ ఫ్లవర్, ఆముదం, మరియు కుసుమలు వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. అదే విధంగా పొలాల్లో, ముఖ్యంగా మామిడి తోటల్లో ట్రెంచెస్ తవ్వాలన్నారు. ఎక్కువ నీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో ఈ ట్రెంచెస్ తవ్వి, అందులో కూరగాయలు వంటి ఇతర పంటలు వేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలన్నారు. వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని రైతులకు ముందే తెలియజేయాలన్నారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, దానికి అనుగుణంగా సాగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. ఎఫ్.పి.ఓ వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించి 10 రోజులలో ఎక్కువ మంది రైతులు ఎఫ్.పి.ఓ లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో 'హాఫ్ మూన్ మోడల్'ను అమలు చేయాలని, అలాగే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పడే చిరుజల్లులను ఒడిసిపట్టి పశు గ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. ఎఫ్.పి.ఓ సభ్యులను డిజిటల్ గ్రీన్ మరియు మైస్టోర్ ాచీణజ ప్లాట్ఫారమ్లలో నమోదు చేయడం గురించి రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ కృషి విజ్ఞాన అధికారులను ఆదేశించారు. ఈ ప్లాట్ఫారమ్ల ద్వారా విక్రయించడం వల్ల రైతులకు మెరుగైన ధర లభిస్తుందన్నారు. అదే విధంగా వీటి గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు తమ పంటకు ఎక్కడ మంచి ధర వస్తుందో మరియు మార్కెట్ సౌకర్యాలు ఎక్కడ ఉన్నాయో తెలియజేసేలా వ్యవస్థ ఉండాలని కలెక్టర్ కృషి విజ్ఞాన అధికారులను ఆదేశించారు.. రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఖీూాం) ద్వారా విత్తన ఉత్పత్తిని మరియు మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు.ఎన్ ఎల్ హెచ్ ఎం కింద ఎక్కువ మంది రైతులకు రుణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్డీఏం ను ఆదేశించారు. వ్యవసాయంలో డ్రోన్ల సంఖ్యను మరియు వాటి వినియోగాన్ని గణనీయంగా పెంచాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్డీఎం రామచంద్ర రావు, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర, నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, ఎఫ్ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# గోస్పాడు మోడల్ స్కూల్‌లో టెక్నాలజీ వెలుగులు

### సృజనాత్మక ఆలోచనలకు పునాది వేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ఔట్రీచ్ కార్యక్రమం

**నంద్యాల ప్రతినిధి 06 (నంది పత్రిక):-** నంద్యాల జిల్లా గోస్పాడులోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఔట్రీచ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆచరణాత్మక సైన్స్ మరియు ఎలక్ట్రానిక్స్ కార్యకలాపాలు, వినూత్న నమూనాలు ప్రదర్శించడంతో పాటు రోబోటిక్స్ మరియు ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన ప్రాథమిక భావనలను పరిచయం చేశారు. నిజజీవిత సమస్యలను పరిష్కరించడంలో సైన్స్ మరియు టెక్నాలజీ ఎలా ఉపయోగపడతాయో విద్యార్థులకు అవగాహన కల్పించడం ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పాఠశాల ప్రిన్సిపాల్ ఖాజా హుస్సేన్ తెలిపారు.

ఆధునిక ప్రపంచంలో ఆవిష్కరణ మరియు నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను వివరించిన ఉపాధ్యాయులు, శిక్షకులు సరళమైన ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ప్రాజెక్టులను సిద్ధం చేయడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అవకాశాలపై ఈ ఔట్రీచ్ కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన పెంచుతుందని మండల విద్యాధికారి అబ్దుల్ కరీం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థులు, ద్వితీయ స్థానంలో కస్తూరిభా పాఠశాల, తృతీయ స్థానంలో జడ్పీహైస్కూల్ విద్యార్థులు నిలిచారు. నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేస్తూ, ఎస్వీఆర్ కాలేజ్ గైడ్ ప్రొఫెసర్లు నాగేంద్ర రెడ్డి, కే. రాఘవేంద్రలు విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం నిర్వాహకుల ప్రయత్నాలను అభినందించింది. ఈ కార్యక్రమంలో ఏ టీ యల్ ఇంచార్జి మస్తాన్, వొకేషనల్ టీచర్లు నరేష్ యాదవ్, ముక్తార్ హుస్సేన్, సమీనా తో పాటు ఏపీఎంఎస్, కేజీబీవీ, జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# వెలుగోడులో నేటి నుంచి పారిశుద్ధ్య పనులు నిలిపివేత

### సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి సీఐటీయూ డిమాండ్



**వెలుగోడు, మార్చి 06 నంది పత్రిక:** వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలో కాంట్రాక్ట్ డి.ఎస్ కలెక్టర్‌గా పనిచేస్తున్న మిద్దె ఇర్ఫాన్, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుడు దాసరి శిఖామణి ఇంటి పన్ను వసూలు కోసం వెళ్లిన ఆ సమయంలో పోలూరు మక్బూల్ అనే వ్యక్తి వారిపై దుర్భాషలాడి అవమానపరిచినట్లు తెలిపారు. ఈ ఘటనపై పంచాయతీ అభివృద్ధి అధికారి, సర్పంచ్ అనుమతితో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, స్థానిక నాయకుడు జోక్యం చేసుకొని ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలివేశారని. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన పారిశుద్ధ్య సిబ్బంది నేటి నుంచి తమ విధులను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామాంజనేయులు ఫోన్ ద్వారా పంచాయతీ అభివృద్ధి అధికారి, డిప్యూటీ అభివృద్ధి అధికారి మరియు నంద్యాల జిల్లా గ్రామ పంచాయతీ అధికారులు తెలియజేశారు. సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై చర్యలు తీసుకున్న, లేనిపక్షంలో గ్రామ పంచాయతీ సేవలను పూర్తిగా నిలిపివేస్తామని యూనియన్ నాయకులు తెలియజేసారు.

# ప్రజా పాలనప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి.







### కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్

**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):** పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పేరుతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు తెలిపారు. కేసముద్రం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ టి.శ్రీనివాస రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావులు కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలనప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో, మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వార్డులు, కాలనీ వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాటోత్ సుజాత, ధరావత్ కిషోర్, దూడపాక కృష్ణ, రావుల వినయ్ రెడ్డి, కనుకుల సుభద్ర, వేముల భారతి, మేకల శారద, ఆగే రాము, తరాల వీరేష్, బానోత్ అరుణ కుమారి, బానోత్ విజయ, వల్లందాస్ ఉమ, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాగితోజు యాకన్న కుటుంబానికి పరామర్శ,

### 50కేజీల బియ్యం అందజేసిన కన్నెబోయిన సుజా-శ్రీనివాస్ యాదవ్



**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన కాగితోజు యాకన్న భార్య స్వర్ణలత ఇటీవల అనారోగ్యంతో మరణించగా స్థానికంగా ఉన్న కొందరు మానవతావాదులు తెలిసిన సమాచారం మేరకు యాకన్న ను బిఆర్ఎస్ నాయకులు సుజా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. 13వ వార్డు బిఆర్ఎస్ నాయకులు సుజా శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి అన్ని విధాలుగా వారి కుటుంబానికి ఎల్లవేళలా తన సహాయ, సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నరసింగం వెంకన్న, నల్ల కిరణ్, రేణిగుంట సుధాకర్, గొట్టం సుభాష్, గొట్టం లక్ష్మణ్, ఇమ్రాన్, ఐరోండ్ల అశోక్, వీరన్న, సుమన్, వెంకటేష్, హరీష్, గణేష్ తదితరులు ఉన్నారు.

# 15 సంవత్సరాల పైబడిన బాలికలు హెచ్పివి తీసుకోవాలి.

### ఇనుగుర్తి పిహెచ్సి వైద్యులు డా.సురేష్





**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):** ప్రభుత్వం అందిస్తున్న హ్యూమన్ పాపిలోమా వైరస (హెచ్పివి)ను 15 సంవత్సరాలు పైబడిన బాలికలకు వేసేలా తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.సురేష్ అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి పిహెచ్సి పరిధిలోని కల్వల గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ స్థాయి సమావేశం మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. కల్వల గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, వార్డు సభ్యులు, విఓఏలు, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్న సమావేశంలో వైద్యాధికారి డా.సురేష్ మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల వయసున్న అమ్మాయిలకు రోగ నిరోధక శక్తి అధికంగా ఉండి, క్యాన్సర్ కు ముందస్తు రక్షణగా వాక్సిన్ పనిచేస్తుందని, వైద్యుల పర్యవేక్షణలో పూర్తి కోర్సులో భాగంగా 3 డోసులు వాడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన 29 రోజుల కార్యక్రమంలో అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సబ్ సెంటర్ పరిసరాలను శుభ్రం చేయాలని ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు లింగాల పిచ్చయ్య, ఇనుగుర్తి పిహెచ్సి హెచ్ఈఓ సుదర్శన్, ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన వార్డు కౌన్సిలర్



**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ పరిధిలోని చైతన్య నగర్ లో గల అంగన్ వాడీ కేంద్రాన్ని శుక్రవారం 16వార్డు కౌన్సిలర్ వల్లశీదాస్ ఉమా రవి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గల సమస్యలను అడిగి తెల్సుకుని, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం నూతన కౌన్సిలర్ వల్లందాస్ ఉమ రవి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్ కొమ్ము నిర్మల, ఎంపిపిఎస్ హెచ్ఎం తాళ్లపల్లి రమేష్, హెల్పర్ జ్యోతి, ఏఎన్ఎం జయ, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమ నిర్వహణ.



**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపల్ పరిధిలోని పెనుగొండ సెక్టార్ గిర్ని తండా అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు శుక్రవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పోషక విలువలతో కూడిన ఆకుకూరలు, పప్పు దినుసులు, పాలు, గుడ్లు, మంచి పోషకాలు ఉన్న పదార్థాలు తీసుకోవడం వలన బిడ్డ పెరుగుదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు, అంగన్వాడి టీచర్స్ ముత్యాల రమాదేవి, భూక్య కవిత, ఆయాలు వెంకటలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత అంతర్ముఖ, ఆనంద, ఆరోగ్య యోగ శిబిరాన్ని వినియోగించుకోవాలి.

**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో మార్చి 8 ఆదివారం రోజున ఉచిత అంతర్ముఖ, ఆనంద, ఆరోగ్య యోగ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చిర్ర యాకాంతం గౌడ్, చింతనూరి సతీష్ లు తెలిపారు. ఈ యోగ శిబిరం విజయవాడకు చెందిన శ్రీసత్యసాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ మార్గదర్శకత్వంలో జరిగే ఈ శిబిరంలో యోగాభ్యాసం ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగుపర్చుకోవడం, అంతర్ముఖ ఆనందాన్ని పొందడం, జీవితాన్ని సానుకూల దృక్పథంతో సాగించడం వంటి అంశాలపై సాధన, ఉపన్యాసాలు నిర్వహిస్తారు. ఈ యోగ శిబిరంలో పాల్గొనే వారికి జీవితంలో సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయని వారు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆసక్తి గల భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 9440634729, 9848211290, 9948628072 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.





# ఎన్ఎస్సిబిఏవిలో ఎన్ఎండి ఫయాజ్ జన్మదిన వేడుకలు




**నంద్యాల ప్రతినిధి. మార్చి 06 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియా బుడగ జంగాల హాస్టల్ నందు ఎరుకల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎన్.ఎం.డి ఫయాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. ఆయన పేద పిల్లల సమక్షంలో ఆయన జన్మదిన వేడుకలు రాజేశ్వరమ్మ నిర్వహించడము ఎంతో ఆనందం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫయాజ్ ప్రసన్నమైన వదనముతో చల్లని చిరునవ్వుతో నిష్కల్మషమైన మనసుతో నంద్యాల ప్రజలను ఎంతగానో ఆదరిస్తూ మరీ ముఖ్యంగా ఆడపడుచులను గౌరవంగా మంచిగా తండ్రికి తగ్గ తనయునిగా అన్నదమ్ములకు ఆదర్శంగా చిరునవ్వుల చిరునామా కలిగిన మా ఎన్ ఎం డి ఫయాజ్ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని అత్యున్నత స్థాయిలో మీరు కోరుకున్న గమ్యాన్ని చేరుకోవాలని మనస్ఫూర్తిగా దేవుని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో స్టార్ సొసైటీ నిర్వాకుడు గడ్డం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, లక్ష్మీదేవి, రాధా, సౌజన్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై గడపగడకు సీపీఐ

**బనగానపల్లె మార్చి 6నందిపత్రిక** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం బనగానపల్లె సీపీఐ పార్టీ పట్టణంలోని కొండపేటలో కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజలతోనే ఉండే పార్టీ సిపిఐ ప్రజలు ఇచ్చే చిన్న చిన్న విరాళాలే పార్టీ ఉద్యమాలకు పునాది అని వివరిస్తూ విరాళాలు సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివయ్య జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి ఎర్రి స్వామి మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లేశ్వరి స్వరూప సుబ్బయ్య పాల్గొన్నారు



# స్నేహానికి పట్టాభిషేకం..

# రాజ్యసభ బరిలో 'వేమన్న'





## రేవంత్ రెడ్డి నమ్మకానికి ప్రాణం-దశాబ్దాల అనుబంధానికి దక్కిన గౌరవం.

### హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం మండల శ్రేణులు

**కేసముద్రం, మార్చి 06(నంది పత్రిక):**రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మనుషుల మధ్య ఉండే నమ్మకం, ప్రాణప్రదమైన స్నేహం ఎప్పటికీ విడదీయలేనిది. దానికి సజీవ సాక్ష్యమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డిల అనుబంధం. తెలంగాణ రాజకీయ యవనికపై వీరిద్దరి ప్రయాణం ఒక అద్భుత కావ్యం. కష్టాల్లో తోడుగా, కన్నీళ్లలో నీడగా, ప్రతి అడుగులోనూ ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలుస్తూ "స్నేహమంటే ఇదేరా" అని చాటిచెప్పిన ఈ అరుదైన బంధానికి నేడు సమున్నత గౌరవం దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రాణ స్నేహితుడు, రాజకీయ సహచరుడు వేం నరేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం ద్వారా స్నేహానికి పట్టాభిషేకం చేశారు.

**నామినేషన్ వేళ.. సొంతగడ్డ ఆత్మీయతల వేడుక:**

తెలంగాణ శాసనసభలో రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భం ఒక పండుగలా సాగింది. ఎన్నో ఏళ్లుగా విడదీయలేని బంధాన్ని కొనసాగిస్తున్న కేసముద్రం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు తమ అభిమాన నాయకుడిని అభినందించేందుకు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా కేసముద్రం మండలానికి చెందిన నాయకుడు సమ్మిగౌడ్, వేం నరేందర్ రెడ్డిని కలిసి భారత రాజ్యాంగ ప్రతిని అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "వేమన్న రాజ్యాంగబద్ధమైన పదవిలోకి వెళ్లడం మా ప్రాంతానికే గర్వకారణం. పదవులు మనుషులను వెతుక్కుంటూ వస్తాయి అనడానికి నరేందర్ రెడ్డి ఒక ఉదాహరణ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల ఆయన చూపిన అచంచల విశ్వాసానికి, విధేయతకు దక్కిన ప్రతిఫలం ఇది. స్నేహం కోసం ప్రాణమిచ్చే వ్యక్తులు అరుదుగా ఉంటారు, అలాంటి వారిలో వేమన్న ఒకరు. దేశ అత్యున్నత సభలో ఆయన గళం వినిపించడం తెలంగాణకే గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టాల్లో ఉన్నప్పుడు నరేందర్ రెడ్డి ఎలాగైతే వెన్నంటి నిలిచారో, నేడు ముఖ్యమంత్రిగా తన స్నేహితుడికి తగిన గౌరవం ఇచ్చి రాజకీయాల్లో కొత్త చరిత్రను లిఖించారని కేసముద్రం మండల శ్రేణులు కొనియాడుతున్నాయి. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.



# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి.





## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**మహబూబాబాద్, మార్చి 06(నంది పత్రిక):**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలలవాహనాలు ఫిట్ నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశాలల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఛైర్మన్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఛత్తీస్‌ఘడ్‌లో ప్రైవేట్ బస్సు బోల్తా ఐదుగురు ప్రయాణికుల మృతి

ఛత్తీస్‌గఢ్ లోని జాష్‌పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మరికొన్ని గంటల్లో తమ గమ్య స్థానం చేరుకుంటామనే లోపు మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. ఒక ప్రైవేట్ బస్సు బోల్తా పడటంతో ఐదుగురు మృతి చెందగా, 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను దగ్గరలోని ఆస్పత్రులకు తరలించారు. తప్కరా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడాంబ గ్రామ సమీపంలో బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లోని కుర్దేగ్ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని కుంకురి పట్టణం వైపు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురి కావడంతో బస్సులో ఐదుగురు మృతి చెందారని జాష్‌పూర్ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లాల్ ఉమేద్ సింగ్ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 24 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## 9న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళ



**బనగానపల్లె మార్చి6 (నందిపత్రిక)** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చి 9న సోమవారం మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. యస్. లలిత మరియు జేకేసీ సమన్వయ కర్త డా. జి. నీతమ్మ తెలిపారు.ఈ సందర్భంగా జవహర్ నాలెడ్జి సెంటర్ (జేకేసి) ఆధ్వర్యంలో ఈ జాబ్ డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మెగా జాబ్ డ్రైవ్‌లో( పేటీఎం), 2050 హెల్త్ కేర్ యమహా మరియు టాటా కంపెనీలకు చెందిన ఈ ఎం ఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని తెలిపారు. పదవ తరగతి (ఎస్.ఎస్.సి) / ఇంటర్ / ఐ.టి.ఐ మరియు డిగ్రీ చదివిన లేదా చదువుతున్న నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ జాబ్ మేళా పై మరిన్ని వివరాలకు ఉమా శంకర్ 8465067538 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## వ్యక్తిగత నియంత్రణతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్టులి

### సైబర్ భద్రత పై అవగాహన కార్యక్రమం

### జిల్లా సైబర్ టీం బృందం.



**నంద్యాల క్రైం, మార్చి06(నంది పత్రిక):-** వ్యక్తిగత నియంత్రణతోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది, నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ కళాశాల ఆడిటోరియం నందు నంద్యాల సబ్ డివిజన్ లోని గ్రామ ఎంఎస్ కె / వార్డ్ ఎంఎస్ కె లకు సైబర్ భద్రత,సైబర్ నేరాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి 3 టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ మాట్లడుతూ మీ మొబైల్స్ ఫోన్ లలో ఏ కొత్త లింక్ ఏ పి కె ఫైల్ వచ్చిన క్లిక్ చేయవద్దన్నారు.సైబర్ నేరాల నియంత్రణకు ముందుగా వ్యక్తిగత నియంత్రణ అవసరమని,సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి కొరకు ఉపయోగించాలన్నారు. మీ యొక్క వ్యక్తిగత సమాచారం పంచుకోరాదని,ముఖ్యంగా బ్యాంకు ఖాతా నంబర్లు,ఓటిపి, పాస్వర్డ్స్,వ్యక్తిగత ఫోటోలు తదితర విషయాలను ఇతరులతో చెప్పకపోవడం మంచిదన్నారు.ప్రత్యేకమైన సందర్భాలను పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మెసేజ్ లు వచ్చినప్పుడు స్పందించరాదని ప్రజలకు సూచించారు.మీ వాట్స్ యాప్ లకు తెలియని నంబర్ ల ద్వారా కాల్స్ మెసేజ్ లు,లింక్ లు వచ్చినపుడు అప్రమత్తతో వ్యవహరించాలని,మోసపూరిత లోన్ యాప్ ల గురించి,మోసపూరిత ఉధ్యోగ ప్రకటనలు మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా కాల్ చేసి మీకు లోన్ శాంక్షన్ అయింది లోన్ అమౌంట్ పొందాలి అంటే కొన్ని రకాల ఫీజు చెల్లించాలి అంటే వారు మిమ్మల్ని మోసం చేస్తున్నట్లు గ్రహించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 అనే నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.పై సమాచారాన్ని మీ గ్రామ వార్డులలోని ప్రజలకు తెలియజేసి ప్రజలను సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యవంతం చేయాలని, మీరు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే పోలీసులను ఆశ్రయించలేని వారు మీ గ్రామ వార్డు నందు గల మహిళా పోలీసులను సంప్రదించి వారి సహాయం పొందవచ్చునన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లతో పాటు సైబర్ క్రైమ్ టీం సభ్యులు శ్రీనివాసులు, ఈశ్వర్ సోషల్ మీడియా టీం సభ్యులు అమీర్ సబీనా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె మార్చి6(నందిపత్రిక)** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**బనగానపల్లె మార్చి 6 నందిపత్రిక** బాల్య వివాహ భక్తుభారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నందవరం గ్రామ సచివాలయం నందు సర్పంచ్ డి. లక్ష్మి దేవి అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ విభాగం నుంచి అవగాహన కార్యక్రమం జరపడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టరీత్యా నేరమని బాలికల హక్కులకు భంగం కలిగించడమే కాకుండా తీవ్ర అనారోగ్య సమస్యలకు కూడా కారణమవుతుందని వివరించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం అవుట్ రీచ్ వర్కర్ సునంద కుమారి మాట్లాడుతూ పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యలకైనా 1098 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి సచివాలయం సిబ్బంది అలాగే వీఆర్వో మరియు నందవరం సూపర్ వైజర్ పద్మ మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి ఉరుసు బండలాగుడు పోటీలను ప్రారంభించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె మార్చి 6నందిపత్రిక** బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి ఉరుసు ఘనంగా జరిగింది. శుక్రవారం ఈ వేడుక కు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. నందివర్గం గ్రామంలో ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి ఉరుసు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సాయంత్రం 6 పండ్ల విభాగానికి సంబంధించి బండలాగుడు పోటీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఈ కార్యక్రమానికి హాజరైన బిసి రాజారెడ్డికి టిడిపి నాయకుడు, మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బిసి రాజారెడ్డి శ్రీ అల్లా బకాష్ మియ్యా గారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... బండలాగుడు పోటీలు వృషభరాజముల పౌరుషానికి ప్రతీక అన్నారు. మన రాయలసీమ ప్రాంతంలో రైతు సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసే బండలాగుడు పోటీలను తిలకించేందుకు రైతులు ప్రజలు ఎంతో ఆసక్తి కనబరుస్తారన్నారు. ఉరుసు సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిర్వాహకులు బిసి రాజారెడ్డికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. బండలాగుడు పోటీలో మొత్తం 12 జతల ఎడ్లు పాల్గొన్నాయని , విజేతలుగా నిలిచిన ఎడ్ల జతల కు మొదటి బహుమతి కింద రూ.50,000 , రెండో బహుమతి రూ.40,000, మూడో బహుమతి రూ.30,000, నాలుగో బహుమతి రూ.25000, ఐదవ బహుమతి రూ.20000 చొప్పున అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## యువతి అదృశ్యంపై కేసు నమోదు

**కొత్తపల్లి - నంది పత్రిక:** యువతి అదృశంపై కేసు నమోదైనట్లు ఎస్సై జయశేఖర్ తెలిపారు. వివరాలు మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఓ యువతి ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని ఈనెల 3 వ తేదీన ఎవరు లేని సమయంలో ఇంట్లో నుంచి యువతి అదృశ్యమైందని తన తల్లి రవణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## బేగంపేట వాతావరణ శాఖ కార్యాలనికి బాంబు బెదింపు

### తనిఖీలు చేపట్టి ఫేక్ కాల్‌గా గుర్తింపు

ఇటీవల విమానాశ్రయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. తాజాగా.. హైదరాబాద్‌లోని బేగంపేటలో బాంబు బెదిరింపు కలకలం రేపింది. వాతావరణ శాఖ కార్యాలయానికి వచ్చిన ఈ బెదిరింపుతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. వెంటనే కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. అయితే బాంబు బెదిరింపుతో కార్యాలయంలోని సిబ్బంది, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ కేంద్రానికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు కార్యాలయం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. నిత్యం వాతావరణ సమాచారంతో బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర టెన్షన్‌లో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బందిని కార్యాలయం బయటకు పంపినట్లు సమాచారం. ఇటీవల 'ఫేక్ బాంబ్ బెదిరింపులు' రావడం ఎక్కువైంది. ఇది కూడా అలాంటి ఆకతాయిల పని అయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తనిఖీలు కొనసాగిస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందవద్దని, పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం కూడా రంగంలోకి దిగినట్లు సమాచారం.

## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ



**మహానంది మార్చి 06 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాకారంలో మేళా తాళాల నడుమ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

## భగత్ సింగ్ కాలనీ తరహాలోనే మరో విజయం

**400 కుటుంబాల సొంత ఇంటి కలను నిజం చేసిన మంత్రి నారాయణ**

**సత్యనారాయణపురంలో రిజిస్ట్రేషన్ల పండుగ..**

**22- భూముల చిక్కుముడి విప్పిన మంత్రి నారాయణ**

**మాట ఇస్తే వెనక్కి తగ్గని మంత్రి.. 9.76 ఎకరాల భూమి నిషేధిత జాబితా నుండి విముక్తి - సబ్ డివిజన్ సమస్యకు శాశ్వత చెక్..**

**ఆన్‌లైన్ వెబ్‌ల్యాండ్‌లోకి సత్యనారాయణపురం నివాస భూములు**



**నెల్లూరు మార్చి 06నంది పత్రిక :** నెల్లూరు సిటీ నియోజకవర్గం 5వ డివిజన్ సత్యనారాయణపురంలోని 308 సర్వే నంబర్‌లో ఉన్న సుమారు 10 ఎకరాల భూమి, గతంలో భరద్వాజ ఆశ్రమం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లడం మరియు సబ్ డివిజన్ కాకపోవడంతో 22-ఏ నిషేధిత జాబితాలో చేరి, ఇక్కడ నివసిస్తున్న 400 కుటుంబాలకు రిజిస్ట్రేషన్లు కాక ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. అయితే రెండు నెలల క్రితం స్థానికుల కష్టాలను స్వయంగా తెలుసుకున్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఇచ్చిన మాట ప్రకారం యుద్ధ ప్రాతిపదికన స్పందించి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, వివాదాస్పద ఆశ్రమ భూమిని మినహాయించి మిగిలిన 9.76 ఎకరాల నివాస భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి, ఆన్‌లైన్ వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయించడంతో పాటు రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులన్నీ తొలగించి 400 కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారు..గతంలో భగత్ సింగ్ కాలనీ సమస్యను పరిష్కరించిన తరహాలోనే ఇప్పుడు సత్యనారాయణపురం భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన మంత్రి నారాయణకు స్థానిక ప్రజలు మరియు టీడీపీ నేతలు చేతులెత్తి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సొంత వైద్యం ప్రమాదకరం - మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి



**బద్వేల్, మార్చి 6 (నంది పత్రిక ):**వైద్యుని అనుమతి లేకుండా సొంతంగా మందులు తీసుకోవడం ప్రమాదకరమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో పాపిరెడ్డి పల్లెలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఫీవర్, లార్వా, ఇంటింటి సర్వే నిర్వహించి, లార్వా ఉన్నచోట నీటిని పడవేయించి , తొట్లు, డ్రమ్ములు, కూలర్లు, ఫ్రిజ్జులు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలంటూ, వీధులలో ర్యాలీని నిర్వహించారు. దోమల నివారణ చర్యలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. మినరల్ వాటర్ త్రాగకుండా ఉన్న నీటిని కాచి ,వడగట్టి త్రాగడం వలన ఆరోగ్యకరమన్నారు. 104, 108 ,విలేజ్ హెల్త్ క్లినిక్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా ప్రజలు మెరుగైన చికిత్స పొందాలన్నారు. ప్రజలు సుదూర ప్రాంతాలకు పోకుండా, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపు నిర్వహించి, వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందేటట్లు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పోయి వేల రూపాయలను పోగొట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, కామాక్షి లు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహం పేరిట 'వసూల్ రాజా'ల వేట: తోలు తీస్తామంటూ పిక్కిలి మధుసూధన్ గర్జన!



**కర్నూలు నంది పత్రిక....** ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి మహనీయుడి పేరును అడ్డం పెట్టుకుని, హిందూ బంధువుల సెంటిమెంట్‌తో వ్యాపారం చేస్తున్న 'నకిలీ' గాళ్లపై హిందూ సామ్రాట్ సనాతన సేవ సమితి నిప్పులు చెరిగింది. ధర్మం పేరుతో దోపిడీకి పాల్పడితే ఖబడ్దార్ అని, అక్రమ వసూళ్లకు పాల్పడే వారి తోలు తీస్తామని సమితి అధ్యక్షులు పిక్కిలి మధుసూధన్ అత్యంత ఘాటుగా హెచ్చరించారు.

**పవిత్ర కార్యానికి 'నకిలీ' గ్రహణం!** గతేడాది ఫిబ్రవరి 19న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, ఎన్గూ పెద్దల సమక్షంలో శివాజీ విగ్రహ స్థాపనకు భూమి పూజ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, సమితి అధికారికంగా విరాళాల సేకరణ ప్రారంభించకముందే, కొందరు కేటుగాళ్లు నకిలీ రశీదులతో రంగంలోకి దిగడం కలకలం రేపుతోంది. దీనిపై మధుసూధన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "భక్తుల సొమ్ముతో జేబులు నింపుకోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. "హిందూ బంధువులారా.. అప్రమత్తంగా ఉండండి! మీరు ఇచ్చే ప్రతి పైసా విగ్రహ నిర్మాణానికే చెందాలి. మోసగాళ్ల పాలు కాకూడదు."

పిక్కిలి మధుసూధన్, అధ్యక్షులు

అసలైన విరాళం.. గుర్తించడం ఇలా! భక్తులు మోసపోకుండా ఉండేందుకు సమితి కొన్ని కీలక సూచనలు చేసింది: రిజిస్ట్రేషన్ నంబర్: సమితి అధికారిక నంబర్ 250/2025 అని గుర్తుంచుకోండి.ఫోన్ కాల్ వెరిఫికేషన్: రశీదుపై ఉన్న నంబర్లకు ఫోన్ చేసి, అది అసలైనదా కాదా అని నిర్ధారించుకున్నాకే విరాళం ఇవ్వండి.సభ్యుల రాక: విరాళాల కోసం సమితి ప్రతినిధులే నేరుగా వస్తారని, గుర్తు తెలియని వ్యక్తులకు రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు.అన్ని సంఘాలతో కలిసి 'వేట' మొదలుపెడతాం! పవిత్ర కార్యాలను అపవిత్రం చేస్తున్న శక్తులపై జిల్లాలోని



అన్ని హిందూ సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తామని సమితి హెచ్చరించింది. అక్రమ వసూళ్లకు పాల్పడే వారిని చట్టం ముందు నిలబెట్టడమే కాకుండా, సామాజికంగా బుద్ధి చెబుతామని ఘాటుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ముఖ్య నేతలు ఆర్. రఘునాథ్ సింగ్ (సెక్రటరీ), డి. మధుబాబు (ట్రెజరర్), ఎం. ఈశ్వరయ్య (వైస్ ప్రెసిడెంట్), జె.కె. అనిల్ సింగ్ (జాయింట్ సెక్రటరీ) తో పాటు పరమేష్, మాధవి, శేఖర్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారిన మండల విద్యాశాఖ అధికారి వెంకయ్య పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీర పోగు రవి

**పోరుమామిళ్ల మార్చి 6 (నంది పత్రిక):** పోరుమామిళ్ల మండలంలోని ప్రైవేట్ విద్యా సంస్థలకు అమ్ముడుపోయిన మండల విద్యా శాఖ అధికారిపై (ఎంఈఓ ) వెంకటయ్య పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు.పోరుమామిళ్లలో శుక్రవారం ఎస్.ఎఫ్. ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ.....చదువు పేరుతో పోరుమామిళ్ల మండలంలోని పుట్ట గొడుగులాగా ప్రవేట్ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు లేకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు చెప్పినా చూసి చూడనట్టు వదిలేయడం దుర్మార్గం అన్నారు. ప్రైవేట్ యాజమాన్యానికి ఎంఈఓ గారు అమ్ముడుపోయారు. పళ్ళు అనుమానాలు వ్యక్తం చేశారు. చదువు పేరుతో మోసం చేసే వారికి బుద్ధి చెప్పాల్సింది పోయి ఒక మండల అధికారిగా ఉంటూ వారికి అమ్ముడు పోయారు అన్నారు. ఈ విధంగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎక్కడ ఎక్కడ పనిచేశారో అప్పటినుంచి కూడా అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి అన్నారు. ఒక మండలానికి ఉన్నత బాధ్యతలో ఉంటూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్న ఎంఈఓ వెంకటయ్య పై చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కౌసిక్, మండల నాయకులు ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.



## టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ

### బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర

టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## ఆప్కాస్‌లో మరణించిన వారి కటుంబ సభ్యులకు ఉద్యోగాలు

జివిఎంసి ఆప్కాస్ లో పనిచేసి మరణించిన, రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. నూకరాజు, ఉరికూటి రాజు డిమాండ్ చేశారు. ఆప్కాస్ లో పనిచేసి, రిటైర్ అయిన, మరణించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,జివిఎంసి పారిశుధ్య విభాగం, నీటిపారుదల, యుజిడి, వెటర్నరీ, పార్కులు వంటి విభాగాలలో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులలో చనిపోయిన, రిటైర్ అయిన వారి స్థానంలో, వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలన్నారు. వారందరికీ ఆప్కాస్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.వరప్రసాద్,జె.ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## గృహ ప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్



**అవుకు మార్చి 6నందిపత్రిక** అవుకు మండలం రామాపురం గ్రామములో వైఎస్సార్సీపీ నాయకులు,ఎంపిటిసి పేరం వెంకట సుబ్బారెడ్డి నూతన గృహ ప్రవేశానికి శుక్రవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి హాజరై గృహ ప్రవేశ పూజలో పాల్గొని వారి అతిధ్యాన్ని స్వీకరించారు. కార్యక్రమం లో వైసీపీ బనగానపల్లె ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,రమేష్ రెడ్డి,రామసుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి,గిరి,రామారావు,బొబ్బల మధు,ప్రమోద్ గౌడ్ , గౌరుగారి నాగేశ్వర్ రెడ్డి,కోటపాడు ఈశ్వర్ రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

